www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00


Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి :1 | సంచిక : 358 | గురువారం | 6 జూన్ 2024



భారత్ శుభారంభం

8 లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసు సుమోటోగా స్వీకరణ

పలువురికి నోటీసులు జారీ

2 లో..



## బీఆర్ఎస్ చాప్టర్ క్లోజ్

- రిజల్ట్ మాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది
- మంత్రి కోమటిరెడ్డి

**ఖైరతాబాద్, ప్రజానావ:** బై బై బీఆర్ఎస్ అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. నాలుగు నెలలకే రెఫరెండం అని ప్రజల్లోకి వెళ్లి ఓటు శాతం పెంచుకున్నామన్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం గెలుచుకోవడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆవేదనలో, బాధలో ఉన్నారన్నారు. కేసీఆర్ బస్సు ఎక్కి తిరిగినా డిపాజిట్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అధ్యాయం ముగిసిందని.. కేసీఆర్ తన పార్టీ క్లోజ్ చేసుకుంటే మంచిదన్నారు. ఈ రిజల్ట్‌తో మాలో ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా మా టీమ్ లీడర్ రేవంత్ నాయకత్వంలో క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. 15 ఏళ్లు అధికారంలో తామే ఉంటామని కోమటిరెడ్డి వెల్లడించారు.



# ప్రధానిగా మోడీ

## ఎన్డీయే నేతగా ఏకగ్రీవ ఎన్నిక

### మోడీ నాయకత్వంపై విశ్వాసం ప్రకటించిన నేతలు

### ఎన్డీఏ పక్ష నేతల మూకుమ్మడి మద్దతు

### రాష్ట్రపతిని కలిసి లేఖ అందజేయనున్న నేతలు

### 8న ప్రధానిగా ప్రమాణం

**న్యూఢిల్లీ, జూన్ 5 :** ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోడీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేడీఎస్ నేత కుమారస్వామి, చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. మోడీ సారథ్యంలో పదేళ్లుగా ప్రజా సంక్షేమ విధానాల కారణంగా 140 కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. చాలా సుదీర్ఘ విరామం.. దాదాపు 6 దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోడీ నేతృత్వంలో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా.. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోడీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

మిగతా 2 లో



## 17వ లోక్‌సభ రద్దు

రాష్ట్రపతికి ప్రధాని రాజీనామా లేఖ సమర్పణ

2 లో..

## అవినీతిపై దండయాత్ర కొనసాగిస్తా

మంత్రివర్గ భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

2 లో..

## మోడీకి పలు దేశాధినేతల శుభాకాంక్షలు

ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ఇటలీ ప్రధాని నేపాల్, శ్రీలంక, భూటాన్ నేతలు

2 లో..

## ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం

- అది ఉగాది పచ్చడి లాంటిదని భావిస్తున్నాం
- గతంలో మూడు సీట్లు ఇచ్చిన ప్రజలు.. ఇప్పుడు ఎనిమిది చోట్ల గెలిపించారు
- గెలుపోటములకు పీసీసీ చీఫ్‌గా బాధ్యత పూర్తిగా నాదే
- బీజేపీకి బీఆర్ఎస్ పూర్తిగా అమ్ముడుపోయింది
- ఉమ్మడి ఏపీ సమస్యలను చర్చలతో పరిష్కరించుకుంటాం
- మీడియా సమవేశంలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్5 :** ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ఇది తమకు ఉడాది పచ్చడి లాంటిదని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్మలెంట్ ఎన్నికల్లో తమ విరీద విశ్వాసం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు సంతోషాన్నిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్‌ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖర్గే, సోనియా దిశానిర్ధేశంతో మంచి ఫలితాలు సాధించామని స్పష్టం చేశారు. వంద రోజుల పాలను ప్రజలు ఆదరించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మా ఓటింగ్ శాతం పెరిగిందని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పాలనను మెచ్చుకుని ప్రజలు ఓటేశారని

మిగతా 2 లో

## కాంగ్రెస్‌లో పట్టు సాధించిన రేవంత్

- 8 సీట్ల గెలుపుతో తిరుగులేని నేతగా నిరూపణ
- బీజేపీ బెదిరింపులు ఇక సాగకపోవచ్చు

2 లో..

## చంద్రబాబు పిలిస్తే వెళ్తా

సీఎం రేవంత్ రెడ్డి

2 లో..



## పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనదే

- భవిష్యత్ తరాల ఆరోగ్యం ముఖ్యం
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో..

**హైదరాబాద్, ప్రజానావ:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తన నివాస ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని

మిగతా 2 లో



## 10.08 లక్షల మెజారిటీ

లోక్‌సభ విజేతల రికార్డుల మోత

అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో రికార్డు నమోదు

2 లో..

## మోడీపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం

షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి: అర్వింద్

3 లో..

## కొనసాగుతున్న దోస్త్ ప్రక్రియ

నేడు డిగ్రీల్లో ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు


3 లో..



## జవాబుదారీ ప్రభుత్వాన్ని నడుపుదాం

- కచ్చితంగా జీతం తీసుకుని పనిచేస్తా
- ప్రజల స్వేదం చిందించిన డబ్బుతో అప్రమత్తంగా ఉంటా
- ఎంపీలు, ఎమ్మెల్యేలతో భేటీలో పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు

3 లో..



## కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

- మధ్యంతర బెయిల్ తిరస్కరణ
- జూన్ 19 వరకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

3 లో..

# ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం

వెల్లడించారు సీఎం రేవంత్ రెడ్డి. 2019లో మూడు ఎంపీ సీట్లు ఇస్తే 2024లో ఆ సంఖ్య 8కి పెరిగిందని చెప్పారు. బీజేపీ గెలిచిన 8 సీట్లలో బీఆర్ఎస్ 7 చోట్లలో డిపాజిట్లు కోల్పోయిందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆత్మబలిదానం చేసుకుని బీజేపీని గెలిపించారన్నారు. జేపీని గెలిపించడానికి కేసీఆర్ బలహీనమైన అభ్యర్థులను పెట్టారంటూ ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి వీరీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో హరీష్ రావు బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి మళ్లించారన్నారు. కేసీఆర్, హరీష్ కలిసి మెదక్ లో బీజేపీని గెలిపించారని తెలిపారు. వెంకట్రామిరెడ్డిని నమ్మించి మోసం చేశారని తెలిపారు. 37 శాతం ఓట్లున్న బీఆర్ఎస్‌కు 16 శాతానికి చేరిందన్నారు. ఇక దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులను రాహుల్ గాంధీ ఏకం చేశారని చెప్పారు సీఎం రేవంత్. మోదీ వ్యతిరేక విధానాలను రాహుల్ ప్రజలకు వివరించారు. అలాగే తెలంగాణలో వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చితే ఓటు వేయాలని లోక్‌సభ ఎన్నికల్లో కోరామని.. 8 మంది తమ అభ్యర్థులు గెలిచారని చెప్పారు. వందరోజుల పాలన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 41 శాతం ఓట్లు వచ్చాయన్నారు. అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చాయి. కాంగ్రెస్ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మేం భావిస్తున్నాం. 8 మంది ఎంపీలను గెలిపించి ఆశీర్వదించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. 2019 ఎన్నికల్లో మాకు 3 సీట్లు వస్తే.. ఇప్పుడు ఆ సంఖ్య 8కి చేరింది. భారాస ఏడు సీట్లలో డిపాజిట్లు కోల్పోయింది. ఆ 7 సీట్లలో భాజపాను గెలిపించి అవయవదానం చేశారు. భారాస నుంచి బలహీన అభ్యర్థులను పెట్టి భాజపా నేతల గెలుపు కోసం కేసీఆర్ కృషి చేశారు. మెదక్‌లో కాషాయ పార్టీ విజయానికి హరీశ్ రావు సహకారం అందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే ప్రజల తీర్పును గౌరవించి ప్రధాని పదవికి మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదన్నారు. ఎన్‌డిఎ మిత్రపక్షాలు మోదీని రాజీనామా కోరాలన్నారు. మోదీ హుందాగా రాజీనామా చేసి ప్రధానిగా తప్పుకుంటే బాగుంటుదని తెలిపారు. రాజకీయ విలువలు చెప్పడానికే మోదీ కానీ వాటిని పాటించరని విమర్శించారు. రాముడి పేరుతో ఓట్లు అడిగితే దేవుడే గుణపాఠం చెప్పాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డి, ఇండియా కూటమికి సమాన ంగా ఫలితాలు వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మోదీ గ్యారెంటీ పేరుతో వెళ్తే జనం తిప్పికొట్టారని చెప్పారు. మోదీ కాలం చెల్లిందని ప్రజలు తీర్పు చెప్పారన్నారు. ఎన్నికల ఫలితాలు ఉగాది పచ్చడి లాంటివని చెప్పారు. ప్రజలు ఏ తీర్పు ఇచ్చినా శిరసావహిస్తామని అన్నారు. గెలుపు, ఓటమి అన్నీటికీ పీసీసీ చీఫ్‌గా, సీఎంగా తనదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. తమకు ఎవరితో ఎలాంటి భేషజాలు చెప్పిన సీఎం రేవంత్... రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడుతామన్నారు. ఏపీ ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎపిలో చంద్రబాబు ప్రమాణానికి ఆహ్వానిస్తే వెళతామన్నారు. సమస్యలపై ఇకముందు కలిసి చర్చించుకుంటామని అన్నారు. విడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్., కడియం శ్రీహరి, మహేశ్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పట్టు సాధించిన రేవంత్

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఓ రకంగా సిఎం రేవంత్ రెడ్డికి బూస్ట్ లాంటివే. మూడు స్థానాలు ఉన్న పార్టీని 8కి చేర్చిన ఘనత రేవంత్‌దే. ఇపపుడు పార్టీలోనూ, ప్రబుత్వంలోనూ ఇక రేవంత్ రెడ్డికి తిరుగు లేనట్లే. అలాగే మున్ముందు ఆయన తీసుకోబోయే నిర్ణయాలు అతడి స్థాయిని మరింత పెంచగలవు. లోక్‌సబ ఫలితాలను బట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వ మనుగడ ఉంటుందని రాజకీయవర్గాలు అంచనాకు వేశాయి. కాంగ్రెస్ తిరుగులేని విజయం సాధించకపోయినా 8 సీట్లు సాధిం చడం గొప్ప విషయంగానే చూడాలి. దీంతో ఆ పార్టీ ప్రభుత్వానికి వచ్చే నష్టమేం లేదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. దీనికి కారణం బీజేపీతో సమానంగా సీట్లు తెచ్చుకోవడమే కాదు కేంద్రంలో బీజేపీకి సంపూర్ణ మెజార్టీ రాకపోవడం కూడా ఓ కారణమని అంచనా వేస్తున్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం కారణంగా మోడీ దూకుడు రాజకీయాలు ఇక పనిచేయవు. రాష్ట్రాలను ఇక్కట్లకు గురిచేసే చర్యలకు దిగకపోవచ్చు. చెరో ఎనిమిది సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్, బీజేపీలు బిఆర్‌ఎస్‌ను ఉనికిలో లేకుండా చేశాయి. ఈ క్రమంలో ప్రస్తుతం ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కూడా జంప్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అనుకున్నట్లుగానే బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటాపోటాగా సాగాయి. చివరికి రెండు పార్టీలు చెరో ఎనిమిది సీట్లను గెల్చుకున్నాయి. మజ్లిస్ పార్టీ తన హైదరాబాద్ సీటును నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ పార్టీకి ఒక్కటంటే ఒక్కటి కూడా రాలేదు. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల మూడో స్థానంలో ఉంది. చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయింది. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. అంటే.. కాంగ్రెస్ కు మరో ఎమ్మెల్యే యాడ్ అయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ కు అధికారికంగా అరవై ఐదు మంది ఎమ్మెల్యేలు ఉంటారు. బీఆర్ఎస్ నుంచి వచ్చి చేరిన వారు అదనం. బీజేపీ కాంగ్రెస్ కన్నా ఒకటి , రెండు సీట్లలో ఎక్కువ సాధించి ఉన్నట్లయితే..ఆ పార్టీ నుంచి కాపాడుకోవడం కష్టమయ్యేది. ఇప్పుడు కేంద్రంలోనూ బీజేపీ బలహీన ప్రభుత్వమే ఏర్పడుతోంది. మిత్రపక్షాల వీరిద ఆధారపడి ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుంది. అందుకే వారు తెలంగాణ ప్రభుత్వం జోలికి వచ్చే అవకాశం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆ ప్రభుత్వం ఉండదని పదే పదే అభిప్రాయం చెప్పేవారే ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు ఇదే పాట పాడుతూ వచ్చారు. ఎలా జరుగుతుందో కూడా విశ్లేషించేవారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరిమితంగా సీట్లు వస్తాయని.. బీజేపీకి ఎక్కువ వస్తాయని ఆ తర్వాత బీజేపీ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టేస్తుందని అంచనాలు వేస్తూ వచ్చారు. కేసీఆర్ కూడా తమ పార్టీ సమావేశాల్లో ఇవే చెబుతూ వచ్చారు. వందకుపైగా ఎమ్మెల్యేలు ఉన్న తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించారని కాంగ్రెస్ కు సహించే ప్రశ్నే ఉండదని ఆయన అభిప్రాయం. ఈ పరిస్థితి తీసుకు రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షం గానో కేసీఆర్ బీజేపీకి సహకరిం చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగిందని తేల్చేందుకు బీజేపీకి సైలెంట్‌గా సపోర్టు చేశారు.

## చంద్రబాబు పిలిస్తే వెళ్తా

### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ప్రజానావ:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి విజయంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వంతో సామరస్యంగానే ముందుకు వెళ్లి రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామని చెప్పారు. ఈ విషయాన్ని గతంలో కూడా చెప్పానంటూ ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ఏపీ ప్రత్యేక హోదా అనే అంశం చట్టబద్ధతతో కూడుకున్న హామీ అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేందుకు రాహుల్ గాంధీ కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు. ఈ అంశంపై తమ పార్టీలో చర్చించిన తరువాత చంద్రబాబుతో మాట్లాడుతానంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఏపీలో త్వరలో జరగబోయే ప్రమాణ స్వీకారోత్సవానికి చంద్రబాబు పిలిస్తే తప్పకుండా వెళ్తానంటూ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇదిలా ఉంటే ఏపీలో ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇరు రాష్ట్రాలకు సంబంధించిన ప్రతి విషయంలోనూ సామరస్యంగా ముందుకువెళ్తామంటూ సోషల్ మీడియా వేదికగా రేవంత్ రెడ్డి పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే, ఏపీలో మే 13న అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. జూన్ 4న ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో కూటమి అధిక సీట్లను కైవసం చేసుకుంది. ఇటు వైసీపీ కేవలం 11 సీట్లలో మాత్రమే గెలిచింది. కనీసం ప్రతిపక్ష హోదా వచ్చేందుకు కావాల్సిన సీట్లలో కూడా గెలవలేకపోయింది. ఊహించని విధంగా కూటమి అధిక సీట్లు గెలుచుకుంది. దీంతో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటు ఎన్డీఏ కూటమిలో కూడా టీడీపీ, జనసేన పార్టీలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమిలో ఓ పదవిని కూడా ఆఫర్ చేయగా, చంద్రబాబు ఆలోచించి చెబుతానంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

# ప్రధానిగా మోడీ

## ఎన్డీయే నేతగా ఏకగ్రీవ ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

నివాసంలో సుమారు గంటన్నర పాటు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జేడీయూ నేత నితీశ్ కుమార్ అందజేశారు. ఎన్డీయే కీలక సమావేశం అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరింది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందజేయనుంది. మూడోసారి ప్రధానమంత్రిగా మోడీ ఈ నెల 8న ప్రమాణస్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచుకోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర కేబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం రాజీనామాను ప్రధాని మోడీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోడీని కోరారు.

## 17వ లోక్‌సభ రద్దు

### రాష్ట్రపతికి ప్రధాని రాజీనామా లేఖ సమర్పణ



**న్యూఢిల్లీ, జూన్5 :** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడ్డ తరుణంలో, కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా నరేంద్ర మోడీ బుధవారం ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఆయన రాష్ట్రపతి భవన్‌కు చేరుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా సమర్పించారు. అలాగే, 17వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతి ముర్ముకు సిఫారసు చేశారు. రాష్ట్రపతి దీనిని అంగీకరించి, తాత్కాలిక ప్రధానమంత్రిగా కొనసాగాలని కోరారు. ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము మధ్య భేటీకి సంబంధించిన దృశ్యాలు వెలువడ్డాయి. ఢిల్లీలో ఎన్డీఏ సమావేశానికి ముందు ప్రధాని మోడీ తన రాజీనామాను రాష్ట్రపతి ముర్ముకు సమర్పించారు. ప్రధాని పదవికి రాజీనామా చేసిన మోడీ, సాయంత్రం జరిగే ఎన్డీఏ కూటమి సమావేశంలో పాల్గొన్నారు. 17వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతి ముర్ముకు సిఫారసు చేశారు. జూన్ 7వ తేదీన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకుంటారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఎన్డీఏ కూటమికి 293 స్థానాలు, ఇండియా కూటమికి 263 స్థానాలు దక్కాయి. ఎన్డీఏ 272 సీట్ల మ్యాజిక్ ఫిగర్ దాటడంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని రాష్ట్రపతిని కూటమి నేతలు కోరబోతున్నారు. జూన్ నెల 8వ తేదీన మరోసారి మోడీ దేశ ప్రధానిగా ప్రమాణం చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. నిజానికి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 294 సీట్లతో మెజారిటీ వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. బీజేపీకి సొంతంగా మెజారిటీ రాలేదు. దీంతో ఎన్డీయే మిత్రపక్షాలు తప్పుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అలాంటి పరిస్థితి వస్తే మళ్లీ ఎన్డీయే అధికారంలోకి రావడం కష్టమే. బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీశ్ కుమార్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గురించే ఎక్కువగా చర్చ జరుగుతోంది. అయితే ఇరువురు నేతలు మాత్రం ఇప్పటికే ఎన్డీయేతోనే ఉంటామనే సంకేతాలు ఇచ్చారు. బుధవారం ఢిల్లీలో ఎన్డీయే సమావేశంలో పాల్గొనేందుకు దాని మిత్రపక్షాల ప్రముఖ నేతలు ఢిల్లీ చేరుకున్నారు. నితీశ్ కుమార్ సైతం ఢిల్లీ చేరుకున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఢిల్లీకి బయలుదేరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటు, తదుపరి వ్యూహంపై చర్చించనున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని బీజేపీ పూర్తిగా ధీమాగా ఉంది. ఈ కారణంగానే జూన్ 7న పార్లమెంట్ హౌస్‌లో ఎన్డీయే ఎంపీలందరితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశంలో ఎన్నికల ఫలితాలను సమీక్షించడంతో పాటు ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని కేబినెట్ సిఫార్సు చేసింది. దీనిపై లోతుగా చర్చించిన తర్వాతే ప్రధాని మోదీ రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు.

### లోక్‌సభ రద్దు ప్రకటన విడుదల చేసిన రాష్ట్రపతి భవన్

**న్యూఢిల్లీ, జూన్ 5 :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 17వ లోక్‌సభను రద్దు చేశారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం సిఫారసు చేసింది. ఆ వెంటనే మోదీ తన రాజీనామాతో పాటు మంత్రివర్గ రాజీనామా పత్రాలను రాష్ట్రపతిని కలిసి నేరుగా కలిసి సమర్పించారు. రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలుపుతూ, కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకూ ఆప ద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు. అనంతరం కొద్ది గంటలకే 17వ లోక్‌సభను రద్దయినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడిరది. జూన్ 5వ తేదీ 2024న కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసు మేరకు రాజ్యాంగంలోని 85వ నిబంధన సబ్ క్లాజ్ (2) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించు కుంటూ 17వ లోక్‌సభను రద్దు చేస్తున్నాను‘ అని రాష్ట్రపతి భవన్ నుంచి వెలువడిన ప్రకటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. కాగా, ప్రస్తుత లోక్‌సభ రద్దు కావడంతో 18వ లోక్‌సభ ఏర్పాటుకు, కొత్త ప్రభుత్వం కేంద్రంలో పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. షెడ్యూల్ ప్రకారం 17వ లోక్‌సభ గడువు జూన్ 16వ తేదీతో ముగియాల్సి ఉంది.

## అవినీతిపై దండయాత్ర కొనసాగిస్తా

### మంత్రివర్గ భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 5 :** సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే బుధవారం ప్రధాని నివాసంలో కేంద్ర మంత్రివర్గం చివరిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా మోదీ కేబినెట్‌కు కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలపై కూడా ఆయన మాట్లాడారు. ఫలితాల్లో నంబర్ల గేమ్ కొనసాగుతూనే ఉంటుంది. ఇది రాజకీయాల్లో భాగమే. దశాబ్ద కాలంలో దేశ అభివృద్ధికి సర్కార్ ఎంతో కృషి చేసింది. అందుకు వీరీరూ ఎంతో శ్రమించారు. దీన్ని ఇలాగే కొనసాగించండి. అవినీతిపై పోరాటం మరింత పటిష్ఠంగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం అవినీతిని కొందరు కీర్తిస్తున్నారు. ఈ సారి అవినీతిని రూపుమాపడంపై ఎన్డీయే దృష్టిసారిస్తుంది. ప్రపంచంలో భారత్ బలమైన శక్తిగా అవతరిస్తుంది. మనమంతా సమష్టిగా కృషి చేస్తే సరికొత్త అధ్యాయాన్ని లిఖించవచ్చు. ఇదే ప్రజలకు మోదీ హామీ అని ప్రధాని అన్నారు. ఇందుకు కూటమి కట్టుబడి ఉంది.. కొందరు 10 గంటలు పనిచేస్తే.. నేను దేశం కోసం 18 గంటలు శ్రమిస్తా. వారు రెండు అడుగులు వేస్తే.. నాలుగు అడుగులతో ముందుకు సాగుతా. అన్ని ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజల అభివృద్ధికి ఎన్డీయే కూటమి కట్టుబడి ఉందని మోదీ పేర్కొన్నారు. సమావేశం అనంతరం ప్రధాని తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. జూన్ 8న మోదీ ప్రధానిగా మరోసారి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఈ కార్యక్రమం జరగనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## మోదీకి పలు దేశాధినేతల శుభాకాంక్షలు

### ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ఇటలీ ప్రధాని నేపాల్, శ్రీలంక, భూటాన్ నేతలు

**న్యూఢిల్లీ, జూన్ 5 :** లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించి మూడో సారి మోదీ ప్రధాని పీఠం ఎక్కేందుకు సిద్ధమైన సందర్భంగా మోదీకి వివిధ దేశాల అధినేతలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఎక్స్ వేదికగా మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. భారత్, ఇటలీ మధ్య స్నేహ బంధాన్ని బలోపేతం చేయడానికి, రెండు దేశాల ప్రజల శ్రేయస్సు కోసం పరస్పర సహకారం దిశగా కలిసి పనిచేయాలని మెలోనీ పేర్కొన్నారు. పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, భూటాన్‌తో పాటు పలువురు దేశాల అధినేతలు మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో సాధించిన ప్రగతి, శ్రేయస్సుపై భారత ప్రజలు నమ్మకాన్ని చూపించారని శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘె ఎక్స్ వేదికగా తెలిపారు. భారత్‌తో భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకు శ్రీలంక ఎదురు చూస్తోందని ట్వీట్ చేశారు. అంతే కాకుండా సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించినందుకు ప్రధాని మోదీకి మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మెయిజ్జు అభినందనలు తెలిపారు. భారత్ మాల్దీవుల మధ్య స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఎదురుచేస్తున్నా.. అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.నేపాల్ పీఎం కమల్ దహాల్ ప్రచండ మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎక్స్ వేదికగా మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. నేపాల్ పీఎంతో పాటు భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే కూడా మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. చారిత్రాత్మకంగా మూడో సారి విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. మారిషస్ ప్రధాని ప్రవింద కుమార్ కూడా మోదీకి అభినందనలు తెలిపారు. మోదీ నేతృత్వంలో భారత్ విశేష పురోగతి సాధిస్తూనే ఉంటుందని అన్నారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసును సుమోటోగా స్వీకరణ

### పలువురికి నోటీసులు జారీ

**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ కేసును హైకోర్టు సుమోటోగా తీసుకుంది. న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాలని తెలిపింది. మీడియాలో వచ్చిన వివిధ కథనాలను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం.. దానిపై విచారణ చేపట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసుపై పూర్తి వివరాలతో నాలుగు రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని.. చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ఇంటెలిజెన్స్ ఐజీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జుల్కై 3 తేదీకి వాయిదా వేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బిగ్ టీవీలో ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తులతో పాటు రాజకీయ నేతలు, వ్యాపారస్థుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు బిగ్ టీవీలో వరుస కథనాలు ప్రసారమయ్యాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం రేపింది. ప్రణీత్ రావు, ప్రభాకర్, భుజంగరావు, రాధాకిషన్ రావులు ఇచ్చిన వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. 2018 నుంచి రాష్ట్రంలో అందరు అధికారులు, నేతల ఫోన్లను ట్యాప్ చేసిన డేటాను.. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మాయం చేశారు. హార్డ్ డిస్కులను ధ్వంసం చేసి.. నాలాల్లో పడేసినట్లు చెప్పారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుకంతా ఉన్నది గులాబీ బాసేనన్న నిజాన్ని బట్టబయలు చేశారు.

# 10.08 లక్షల మెజారిటీ

- లోక్‌సభ విజేతల రికార్డుల మోత
- అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో రికార్డు నమోదు

**న్యూఢిల్లీ, జూన్ 5 :** లోక్‌సభ ఎన్నికల్లో బంపర్ మెజారిటీలు సాధించిన వారి గురించి చర్చ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. కొందరు అభ్యర్థులు లక్షల్లో మెజార్టీలు అందుకున్నారు. ఎవరూ ఊహించని విధంగా మెజారిటీలతో రికార్డులను సొంతం చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బీజేపీ నేత శంకర్ లాల్వానీకి ఏకంగా పది లక్షల 8వేల 77 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఇది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇక్కడ నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతిరామ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ అభ్యర్థి బరిలో లేకపోవడంతో, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు నోటాకు ఓటేశారు. నోటాకు రెండు లక్షల 18వేల 676 ఓట్లు పడటం రికార్డు. మెజారిటీ ఒక రికార్డు అయితే, నోటాకు ఇన్ని ఓట్లు రావడం మరో రికార్డు. అసోంలోని ధుబ్రిలో రకీబుల్ హుస్సేన్‌కు కూడా ధమాకా మెజారిటీ వచ్చింది. ఆయనకు ఏకంగా పది లక్షల 12వేల 476 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఈయన ఏకంగా ఆలిండియా యున్కెటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధినేత బద్రుద్దీన్ అజ్మల్‌పై ఈ స్థాయిలో గెలుపొందడం హైలెట్. మధ్యప్రదేశ్ ప్రజలు మామాజీ అని పిలుచుకునే మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ప్రజాదరణ ఏమాత్రం తగ్గలేదని రుజువైంది. విదిశ నుంచి పోటీచేసిన మామాజీకి ఏకంగా ఎనిమిది లక్షల 21వేల 408 మెజారిటీ వచ్చింది. ఇందుకు బీజేపీ హవా కూడా కారణమైంది. గుజరాత్ నవసారి నుంచి పోటీచేసిన అఖీ పాటిల్ ఏకంగా ఏడు లక్షల 73వేల 551 ఓట్ల మెజారిటీ సాధించారు. ఇక కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేతల్లో ఒకరైన అమిత్ షా, బంపర్ విక్టరీ కొట్టారు. గాంధీనగర్ నుంచి బరిలోకి దిగిన అమిత్ షాకు ఏకంగా ఏడులక్షల 44వేల 716 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఎన్నికల ప్రచారంలో దేశమంతటా ప్రచారం చేసినా, తన నియోజకవర్గానికి పెద్దగా సమయం కేటాయించలేదు. అయినా గాంధీనగర్ ప్రజలు ఆయన్ను రికార్డుస్థాయిలో ఆశీర్వదించారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అల్లుడు, టిఎంసి నాయకుడు అభిషేక్ బెనర్జీ భారీ విక్టరీ కొట్టారు. డైమండ్ హార్బర్ నుంచి ఆయన పోటీచేసిన అభిషేక్ బెనర్జీకి ఏడు లక్షల 10వేల 930 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఇక తెలుగురాష్ట్రాల్లో బంపర్ మెజారిటీలో కొత్త రికార్డు నమోద్కెంది. సీనియర్ నాయకుడు జానారెడ్డి కొడుకు రఘువీర్ రెడ్డికి నల్గొండలో ఏకంగా ఐదు లక్షల 59వేల 905 ఓట్ల మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్‌కు కంచుకోటవంటి నల్గొండలో ఆయనకు తిరుగులేని మెజారిటీ వచ్చింది. ఇప్పటిదాకా తెలుగు రాష్ట్రాల్లో జగన్‌కు 2011 కడప లోక్‌సభ ఉపఎన్నికలో 5.43 లక్షల మెజారిటీ వచ్చింది. ఆ మెజారిటీని రఘువీర్ రెడ్డి అధిగమించారు.



# జవాబుదారీ ప్రభుత్వాన్ని నడుపుదాం

- కచ్చితంగా జీతం తీసుకుని పనిచేస్తా
- ప్రజల స్వేదం చిందించిన డబ్బుతో అప్రమత్తంగా ఉంటా
- ఎంపీలు, ఎమ్మెల్యేలతో భేటీలో పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి, ప్రజానావ:** ఎమ్మెల్యేగా తాను పూర్తి జీతం తీసుకుంటానని జనసేనాని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఏపీ ఎన్నికల్లో సంచలన విజయం తర్వాత జనసేన ఎమ్మెల్యేలు, ఎంపీలతో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఫలితాలు మరింత బాధ్యత పెంచాయని అన్నారు. 'నేను కూడా ఎమ్మెల్యేగా సంపూర్ణ జీతం తీసుకుంటా. ఎందుకంటే ఈ డబ్బు ప్రజల రక్తం, చమట, స్వేదం నుంచి వచ్చింది. ఆ డబ్బు ముట్టుకున్నప్పుడల్లా నాకు ఆ బాధ్యత అనుక్షణం గుర్తుకు రావాలి. ఒకవేళ నేను సరిగా పని చేయకుంటే ప్రతి రూపాయికి నన్ను చొక్కా పట్టుకుని నిలదీసే హక్కు ప్రజలకు ఉండాలి. అందుకే పూర్తి జీతం తీసుకుంటాను. ఆ తర్వాత ఇవ్వాల్సింది ఎలాగో ఇచ్చేస్తాను. అందరం జవాబుదారి ప్రభుత్వం ఎలా ఉంటుందో చూపిద్దాం.' అని పవన్ పేర్కొన్నారు. 'ఇది పండుగ చేసుకునే సమయం కాదని.. బాధ్యతతో ఉండాల్సిన సమయమని పవన్ కల్యాణ్ అన్నారు. చట్టాలను చేసే వాళ్లు ఎలా ఉండాలో చూపిద్దామని, పార్లమెంటుకు వెళ్లేది ప్రజల కోసం పని చేయడానికే అని గుర్తుంచుకోవాలన్నారు. రక్తం ధారబోసిన జనసైనికులు, వీర మహిళలు పార్టీని గెలిపించారని చెప్పారు. 'కేంద్రంలో కీలకం కాబోతున్నాం. ఎంపీలు ఉదయ్, బాలశౌరికి చాలా బాధ్యత ఉంది. ఢిల్లీ జనసేన ఎంపీల కదలికలను ప్రతి ఒక్కరూ పరిశీలిస్తారు. జాగ్రత్తగా ఉండాలి. ఇది అద్భుత విజయం. పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ గెలవడం చారిత్రాత్మక విజయం.' అని పవన్ పేర్కొన్నారు. ఇప్పుడు ఎంత బాధ్యతగా ఎలా పని చేశామో.. అంతకు మించిన స్థాయిలో ఇక నుంచి కూడా పార్టీ కోసం పని చేయాలని జనసేన నేత నాదెండ్ల మనోహర్ సూచించారు.

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

## మధ్యంతర బెయిల్ తిరస్కరణ

## జూన్ 19 వరకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ, జూన్ 5 :** మధ్యంతర బెయిల్ కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసిన అభ్యర్థనను ఢిల్లీ కోర్టు తిరస్కరించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకునేందుకు మధ్యంతర బెయిల్ పొడిగించాలని కేజ్రీవాల్ అభ్యర్థన చేసుకున్న సంగతి తెలిసిందే. దానిపై ఇప్పటికే వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు బుధవారానికి వాయిదా వేసింది. ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చుతూ తాజాగా ఆదేశాలు ఇచ్చింది. జూన్ 19 వరకు జ్యుడిషియల్ కస్టడీని పొడిగించింది. జైలు అధికారులు ఆయన వైద్య అవసరాలు చూసుకోవాలని కోర్టు ఆదేశించింది. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ.. కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు జూన్ 2న తిరిగి జైలు అధికారుల ముందు లొంగిపోయారు. ఆయన ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్నారు.



## ఎరువులు, విత్తనాల

# దుకాణాల్లో తనిఖీలు

**కామారెడ్డి, ప్రజానావ:** జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి కామారెడ్డి జిల్లా పెద్దకొడప్గల్ మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలోని అన్ని దుకాణాల్లో రికార్డులు పరిశీలించగా సక్రమంగా నమోదు చేస్తున్నట్లు గుర్తించారు. స్థానికంగా విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారీ, ఏఈవోలు ఎరువుల, విత్తనాల దుకాణాలను పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో ధరలను, కాలపరిమితి, చూసుకొని రశీదులను భద్రంగా దాచుకోవలని తెలియజేశారు. ఆమె వెంట ఏవో నదీమ్, తదితరులు ఉన్నారు.



# మోడీపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం

## షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి: అర్వింద్

**నిజామాబాద్, ప్రజానావ:** ప్రజలు బిజెపి పట్ల, మోడీపైనా విశ్వాసంతో తనను మరోమారు గెలిపించారని, అందుకు వారికి కృతజ్ఞతలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. మోడీ నాయకత్వంపై తెలంగాణ ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని అన్నారు. అందుకే గతంలో 4 సీట్లు ఉన్న బిజెపిని 8కి చేర్చారని అన్నారు. నిజాబమాబాద్ పసుపు రైతుల సమస్య తీరిందని అన్నారు. తనను అక్కున చేర్చుకున్న రైతులకు అండగా ఉంటానని అన్నారు. అలాగే షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. తను ఇచ్చిన మేరకు హామీల అమలుకు కృషి చేస్తానని బుధవారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో మీడియాతో అన్నారు. ఇది మోదీ కుటుంబ విజయమని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. మోదీ కుటుంబ సభ్యులైన ఎమ్మెల్యేలు, జిల్లా, మండల నేతలు, మోర్చా నాయకులు, బూత్‌స్థాయి కార్యకర్తలు ఇలా ప్రతి ఒక్కరు కష్టపడి గెలిపించారన్నారు. రైతులు, యువత, అన్నివర్గాలు ఓట్లేసి బలపరిచారని, ముఖ్యంగా మహిళలకు చేతులెత్తి దండం పెట్టడంతోపాటు పాదాభివందనం చేస్తున్నానని చెప్పారు. తనకంటే ఎక్కువగా నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డారని పేర్కొన్నారు. ఇది బృంద విజయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచామన్నారు. భారీ మెజారిటీతో పార్టీ ఎదుగుదలకు పునాది పడిందన్నారు. మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి కార్యకర్త సంబరాలు చేసుకోవాల్సిన తరుణమిదన్నారు. భాజపా తన సిట్టింగ్ సీటు నిజామాబాద్ లోక్‌సభ స్థానాన్ని నిలబెట్టుకొంది. ఆ పార్టీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఇక్కడి నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిపై 1,09,241 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. అర్వింద్‌కు 5,92,318 ఓట్లు రాగా.. జీవన్‌రెడ్డికి 4,83,077 ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికల్లో భారాస అభ్యర్థి కవితపై 70 వేల పైచిలుకు ఓట్ల తేడాతో గెలుపొందిన అర్వింద్, ఈసారి మెజార్టీని మరో 40 వేలు పెంచుకున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే నాలుగు అసెంబ్లీ స్థానాల పరిధిలో పెద్ద సంఖ్యలో ఆధిక్యం సాధించారు. నిజామాబాద్ రూరల్, కోరుట్ల, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీల అంచనాలు తారుమారు చేశారు. నిజామాబాద్ అర్బన్‌లో మాత్రం ఆయన అనుకున్న స్థాయిలో ఓట్లు రాలేదని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# హామీల అమలుకు ఒత్తిడి తెస్తూనే ఉంటా

## మాజీ ఎంపీ మాలోత్ కవిత వెల్లడి



**మహబూబాబాద్, ప్రజానావ:** ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేదాకా ప్రభుత్వాలను ప్రశ్నిస్తామని మాజీ ఎంపీ మాలోతు కవిత అన్నారు. హామీలను అమలు చేయాలన ఇనిత్యం కోరేఉతూనే ఉంటామని అన్నారు. బుధవారం మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పోరాటమన్నది కొత్తకాదు. గెలిస్తే పొంగిపోయేది లేదు, ఓడిపోతే కృంగిపోయేది లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలిచి పోరాడుతామన్నారు. నా ప్రయాణంలో నాతో కలిసి వచ్చిన అభిమానులకు, కార్యకర్తలకు కష్ట నష్టాల్లో అందుబాటులో ఉంటారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి శిరస్సువంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, రవీందర్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మా అసోసియేషన్ నుండి నటి హేమ సస్పెండ్



**ఖైరతాబాద్, ప్రజానావ:** టాలీవుడ్ నటి హేమకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను ఆమెను సస్పెండ్ చేస్తూ 'మా' అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మా అసోసియేషన్‌లో నటి హేమ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై మా అసోసియేషన్ అధ్యక్షుడు, హీరో మంచు విష్ణు గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే మా అసోసియేషన్ గ్రూప్‌లో సందేశం పంపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సభ్యత్వం శాశ్వత రద్దుపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో గత నెల 20న తెలుగు సినీ నటి హేమ దొరికిపోయిన విషయం తెలిసిందే. మొదటగా ఆమె తప్పుడు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయింది. బెంగళూరు రేవ్ పార్టీలో ఉన్న హేమ.. హైదరాబాద్ ఫాంహౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నట్లు వీడియో రూపంలో విడుదల చేసి పోలీసులతో పాటు అందరినీ తప్పు దారి పట్టించింది. ఈ విషయం తెలుసుకున్న బెంగళూరు పోలీసులు అమెను అరెస్ట్ చేసింది. తర్వాత సీసీబీ పోలీసులు ఎదుట విచారణ చేశారు.

# కేవలం 48 ఓట్లతో విజయం

## షిండే వర్గం అభ్యర్థి రికార్డు

**ముంబై, జూన్ 5 :** ఈ ఎన్నికల్లో కొందరు భారీ మెజారిటీతో విజయం సాధిస్తే.. మరికొందరు స్వల్ప మెజారిటీతో గ్టటెక్కారు. మహారాష్ట్రలో ఓ అభ్యర్థిని కేవలం 48 ఓట్ల తేడాతో విజయం వరించింది. మహారాష్ట్రలోని ముంబయి నార్త్‌వెస్ట్ లోక్‌సభ స్థానం నుంచి ఏక్‌నాథ్ శిండే వర్గం శివసేన పార్టీ నుంచి రవీంద్ర దత్తారామ్ వైకర్ పోటీ చేశారు. ఉద్ధవ్ ఠాక్రే శివసేన (యూబీటీ) నుంచి అన్మోల్ కీర్తికర్ నిలబడ్డారు. వీరి మధ్య ఆద్యంతం గెలుపు ఊగిసలాడిరది. చివరకు 48 ఓట్ల తేడాతో ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన రవీంద్ర దత్తారామ్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో దత్తారామ్‌కు 4,52,644 ఓట్లు రాగా.. ప్రత్యర్థి అన్మోల్‌కు 4,52,596 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ నోటాకు 15,161 ఓట్లు పడటం గమనార్హం. ఆ తర్వాత కేరళలోని అత్తింగళ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అడ్వొకేట్ అదూర్ ప్రకాశ్ తన సవిరీప ప్రత్యర్థిపై 684 ఓట్లతో నెగ్గారు. ప్రకాశ్‌కు 3,28,051 ఓట్లు రాగా.. 3,27,367 ఓట్లతో సీపీఎం అభ్యర్థి వీ జాయ్ రెండో స్థానంలో నిలిచారు. ఇక్కడ నోటాకు 9,791 ఓట్లు పోలయ్యాయి. ఒడిశాలోని జయపురంలో బీజేపీ అభ్యర్థి రబీంద్ర నారాయణ్ బెహరా (5,34,239 ఓట్లు).. తన సవిరీప బిజూ జనతాదళ్ అభ్యర్థి శర్మిష్ఠా సేథి (5,32,652)పై 1,587 ఓట్లతో విజయం సాధించారు. ఇక్కడ నోటాకు 6,788 ఓట్లు పడ్డాయి. రాజస్థాన్‌లోని జైపూర్ రూరల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ చోప్రా (6,16,262).. బీజేపీ అభ్యర్థి రాజేంద్ర సింగ్ (6,17,877 ఓట్లు) చేతిలో 1,615 ఓట్లతో ఓడిపోయారు. ఇక్కడ కూడా మెజార్టీ కంటే నోటాకే అత్యధికంగా 7,519 ఓట్లు పోలయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ స్థానంలో బీజేపీ అభ్యర్థి భోజ్‌రాజ్ నాగ్ (5,97,624).. తన సవిరీప కాంగ్రెస్ అభ్యర్థి బీరేశ్ ఠాకుర్ (5,95,740)పై 1,884 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇక్కడ నోటాకు ఏకంగా 18,669 ఓట్లుపడ్డాయి.

# పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనదే

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్లు పోసే విధంగా అలవాటు చేయాలన్నారు. పర్యావరణాన్ని రక్షిస్తేనే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కొట్టవద్దని కోరారు. మొక్కలు నాటకపోవడంతో ప్లాస్టిక్ వాడకం పెరిగి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపో తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రాష్టాన్ని పచ్చదనం తో నింపి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# కొనసాగుతున్న దోస్త్ ప్రక్రియ

## నేడు డిగ్రీల్లో ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం దోస్త్ రిజిస్ట్రేషన్ల పక్రియ కొనసాగుతోంది. దోస్త్ ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు ఈ నెల 6వ తేదీన జరగనుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలిలో మధ్యాహ్నం 3 గంటలకు మీడియా సమావేశం ఏర్పాటు చేసి సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రితో పాటు దోస్త్ కన్వీనర్ పాల్గొననున్నారు. రాష్ట్రంలోని 1066 కాలేజీల్లో మొత్తం 4,49,449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మూడు విడతల్లో దోస్త్ పక్రియను పూర్తిచేస్తారు.

# మెదక్ నియోజకవర్గంలో కమల వికాసం

- అధికార కాంగ్రెస్‌కు షాక్
- 3వ స్థానంలో బీఆర్ఎస్



**మెదక్, ప్రజానావ:** మెదక్ పార్లమెంటు నియోజక వర్గంలో బీజేపీ పార్టీ గణనీయంగా సాధించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కంటే దూసుకు పోయింది. ఏకంగా పఠాన్ చేరు, మెదక్‌లో 1 లక్షా 3 వేల775 ఓట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. 2వ స్థానంలో 94,292 ఓట్లు సాధించి కాంగ్రెస్ పార్టీ 3 వస్థానంలో నిలిచింది. మెదక్ నియోజకవర్గంలో సహితం బీజేపీ 67,374 ఓట్లు సాధించి ముందు వరసలో నిలిచింది. ఇక్కడ అధికార కాంగ్రెస్ కంటే 11 వేల పైచిలుకు ఓట్లు సాధించి అధికారకాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలను మట్టి కరిపించింది. ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీకి 55,588 ఓట్లు రాగా, బీజేపీకి 67 వేల374 మెజార్టీ సాధించింది. బీఆర్ఎస్‌పార్టీ 40 వేల776 ఓట్లు పొంది 3 వ స్థానానికి పరిమితమైంది. సంగారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ బీజేపీ అభ్యర్థి కంటే దాదాపు 6 వేల మెజార్టీ సాధించింది. ఇక్కడ బీఆర్ఎస్ 3వ స్థానానికి పరిమితమైంది. కాంగ్రెస్‌కు 75,287, బీజేపీక 70,310, బీఆర్ఎస్‌కు 27,874 ఓట్లు పోలయ్యాయి. దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్‌లో బీఆర్ఎస్ పార్టీకి మెజార్టీ సాధించినా గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే గణనీయంగా తగ్గింది. దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ 66,714 పొందగా, బీజేపీ 50 వేల873 ఓట్లు సాధించింది. ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీకి 31,641 ఓట్లు పొంది 3వ స్థానంలో నిలిచింది. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ ఆధిక్యత సాగించిన గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలిచితే మెజార్టీ తగ్గింది. ఇక సిద్దిపేటలో బీఆర్ఎస్ పార్టీకి గతంతో పోలిస్తే దాదాపు 75 వేల ఓట్లు తగ్గాయి. బీఆర్ఎస్‌కు 65,501 ఓట్లు పొలయ్యాయి. బీజేపీకి 62,823 ఓట్లు సాధించి బీఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీ నిచ్చింది. ఇక్కడ కేవలం బీఆర్ఎస్ పార్టీ 2,678 ఓట్లు ఆధిక్యత సాధించింది. గతంలో హరీష్‌రావుకు 80 వేల మెజార్టీ వచ్చింది. ఇక్కడ గణనీయంగా బీఆర్ఎస్‌కు ఓట్లు తగ్గడంతో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రామ్‌రెడ్డి 3వ స్థానానికి పరిమితమయ్యారు. దుబ్బాక, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డిలో మెజారిటీ సాధిస్తే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్‌రామ్‌రెడ్డిని విజయం వరించేది. నర్సాపూర్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ప్రాతినిధ్యం వహించినా ఇక్కడ అనుయంగా కాంగ్రెస్ 22 వేల మెజారిటీ సాధించింది.

ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీకి 72,376 ఓట్లు సాధించి ముందువరుసలో నిలిచారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సుహాసినిరెడ్డి సమన్వయంతో పని చేయడంతో కాంగ్రెస్‌కు మెజార్టీ తెచ్చి పెట్టింది. బీఆర్ఎస్ 54,372 ఓట్లు పొంది 2వ స్థానంలో నిలిచింది. బీజేపీకి సహితం ఇక్కడ 51,811 ఓట్లు సాధించి గట్టి పోటీనిచ్చింది.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### మొక్కలు నాటిన జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం

**సిరిసిల్ల, ప్రజానావ:** ప్రపంచ పర్యావరణం దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం సిరిసిల్ల ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన పరిధిలో బుధవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ తక్కువ సమయంలో ఫలసాయానిచ్చే మునగ చెట్లను ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పెంచాలని, మునగ ఆకును పిల్లలకు ఇవ్వడం ద్వారా ఎనిమియాను అరికట్టవచ్చని సూచించారు. అలాగే పోషణ వాటికలో భాగంగా ఆకుకూరలు, తోటకూరలు, గోంగూర, పాలకూర, బచ్చలి కూర, కొత్తిమీర లాంటి మొక్కల్ని పెంచి లబ్ధిదారులకి ప్రత్యక్ష అవగాహన కల్పించి, వారు ప్రతిరోజు ఆహారంలో ఆకుకూరలు ఉండేలాగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సఖీ కేంద్రం ఇన్‌చార్జి కోఆర్డినేటర్ విజయ, మహిళా సాధికారిక కేంద్రం కోఆర్డినేటర్ రోజా, జెండర్ స్పెషలిస్ట్ దేవిక, రమ్య, అర్చన, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్, ఈవిటిజింగ్ చేస్తే డయల్ 8712667434

**మహిళలు ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి**

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..
- పోలీస్ కమిషనర్ అనురాధ



**సిద్దిపేట, ప్రజానావ :** మహిళలు, విద్యార్థినులు రోడ్లపై వెళ్తున్నప్పుడు ఎవరైన ర్యాగింగ్ చేసినా, ఈవిటీజింగ్ చేసిన వెంటనే షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ అనూరాధ సూచించారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ సిబ్బంది మేలో 5 వివిధ కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. 108 ఈవెటీజర్స్‌ను పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది 108 ఈ పెట్టి కేసులు, నమోదు చేయడం జరిగిందన్నారు. మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు. లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు, వారికి భరోసా కేంద్రం, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు. భరోసాను కలిగిస్తున్న సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం, లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు. భరోసా కేంద్రంలో మహిళలకు పిల్లలకు భరోసా ఇచ్చిన కేసుల వివరాలు ఫోక్సో కేసులు 196 రేప్ కేసులు 45 మిస్సింగ్ కేసులు 09 మొత్తం 186 మంది బాధితులకు భరోసా కల్పించడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ సిబ్బంది 86 మంది బాధితుల ఇండ్లను సందర్శించడం జరిగిందని, 22 మందిని రియాబిటేషన్ సెంటర్‌కు పంపించినట్లు తెలిపారు. ఎవరైనా మహిళలు గృహహింసకు, కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

## ఈటెల రాజేందర్, రఘునందన్‌రావుకు సన్మానం

**హైదరాబాద్, ప్రజానావ:** లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిన ఈటెల రాజేందర్, మెదక్ పార్లమెంటు స్థానం నుంచి భారీ విజయం సాధించిన రఘునందన్‌రావును బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. చిత్రం లో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




## గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

### అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

**వేములవాడ, ప్రజానావ:** టీజీపీఎస్సీ ఆదేశాలకు అనుగుణంగా గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని చీఫ్ సూపర్ ఇండెంట్లు, అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ పై చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్ల తో సమీక్ష సమావేశం బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. పరీక్షా సెంటర్లలో కావాల్సిన అన్నిరకాల సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, సీటింగ్ అరెంజ్‌మెంట్స్, దివ్యాంగులకు కావలసిన స్క్రైబ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇన్విజిలేటర్లకు పకడ్బందీ శిక్షణ ఇచ్చి పరీక్ష రోజు ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలన్నారు. ఓఎంఆర్ షీట్స్ జాగ్రత్తగా నిర్వహించుకోవాలని, సమయపాలన పాటిండంతో పాటు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు నియమించుకొని వారికి శిక్షణ ఇప్పించి వారిచే వంద శాతం హాజరు నమోదయ్యేట్లుగా చూడాలని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్లు ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని ఇన్విజిలేటర్లను లాటరీ సిస్టంలో ఎంపిక చేయాలని సూచించారు. పరీక్ష సెంటర్లో ఒక్క చీఫ్ సూపరింటెండెంట్ తప్ప ఎవరూ సెల్ ఫోన్ వాడకూడదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో అలాట్మెంట్ చేయాలని, వారికి కావాల్సిన సదుపాయాలను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ వడ్లూరి శ్రీనివాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ మధు రాజేష్, 30 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## హరితహారం.. ఇక ఇందిర వనప్రభ

**మెదక్, ప్రజానావ:** ప్రతిఏటా తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హరితహారాన్ని తీసుకొచ్చింది. అటవీ, పర్యావరణ శాఖలు చేపడుతున్న హరితహారం పేరును కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిర వనప్రభగా మార్చనున్నట్లు సమాచారం. ప్రతి వర్షాకాలం నుండే మొక్కలు నాటే కార్యక్రమాన్ని బీఆర్ఎస్ సర్కారు హయాంలో మొదలుపెట్టారు. పదేళ్లు ఇది హరితహారంగానే కొనసాగింది. అయితే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హరితహారం పేరుని మార్చాలని భావించారు. ఈ క్రమంలోనే దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేరును కలుపుతూ ఇందిర వనప్రభగా వచ్చేటట్టుగా ఈ పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కాగా 2004-14 మధ్య ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం సైతం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. అప్పట్లో దీనికి వన యజ్ఞం అని పేరు పెట్టారు. తాజా నిర్ణయంతో హరితహారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ తదితర ఉన్నతాధికారుల హోదాకు ముందు ఇందిర వనప్రభ పేరును చేర్చనున్నారు. వర్షాకాలంలో ఈ కార్యక్రమం కింద మొక్కలు నాటి సంరక్షించడం, నర్సరీలను ఏర్పాటు చేయడం, అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి తదితరాల ను చేపట్టనున్నారు. రహదారులకు ఇరువైపులా, ఖాళీ స్థలాల్లో నీడనిచ్చే మొక్కలను పెంచనున్నారు. కోతులు, ఇతర పక్షుల కోసం ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. ఇంటి ఆవరణలో పండ్లనిచ్చే మొక్కలు నాటడం, వాటిని పెంచడంపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడతారు. విద్యార్థులకు పచ్చదనం ప్రాధాన్యం వివరించను న్నారు. ఇవన్నీ ఇప్పటివరకు తెలంగాణకు హరితహా రం పేరుతో జరిగాయి. ఇకపై ఇందిర వనప్రభ కింద కొనసాగనున్నాయి. కలప, పండ్లనిచ్చే మొక్కలు, ప్లాంటేషన్ నమూనాలకు ఏర్పాటు చేసిన బోర్డులు మారనున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం పెంపునకు సేకరిస్తున్న హరిత నిధి, ఇకపై ఇందిర వనప్రభ నిధి కానుంది. ప్రజలు, ఉద్యోగుల ద్వారా విరాళాల రూపంలో వస్తున్న ఈ నిధులను జిల్లాకు ఒకటి చొప్పున సెంట్రల్ నర్సరీల ఏర్పాటు, ఎవెన్యూ ప్లాంటేషన్ కోసం మొక్కల పెంపకం, అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో పనులు, దశాబ్ది సంపద వనాల పేరుతో సాగునీటి శాఖ పరిధిలో ఉన్న మిగులు భూమిలో వనాల పెంపకానికి ఖర్చు చేస్తున్నారు. ప్రతి రూపాయి కి పక్కా లెక్క, జవాబుదారీతనంతో పనులు నిర్వహిం చాలని ప్రణాళికలు రూపొందించారు. కేటాయిం పులు, ఖర్చు వివరాలను ఆన్లైన్లో ప్రజలకు అందుబాటులోకి తేవాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయి



## గమ్యం

రాస్తున్నాను లే కవిత్వం
పోగొడతాను నీ పైత్యం
చేబూనినాను నే లవిత్రం
కానివ్వను మంచిని అపవిత్రం

మనిషికి ఉండాలి మానవత్వం
లేనిచో పెరుగును అమానుషత్వం
పెరికి వేస్తాను ఇల జడత్వం
ఇదే నా అంతరంగ తత్వం

ఒకరిపై ఆధార పడవద్దు
దాటగూడనిదే సరిహద్దు
శ్రమ ఫలితములే ముద్దు
నడతనే మనుగడకు తొలి పొద్దు

అతిగా ఆలోచించవలదు
మతిని పోగొట్టుకో కూడదు
వెతలకు తావివ్వ రాదు
బతుకును బతికించక తప్పదు

కావలదు దేనికైనా ఆగమాగం
చేరవలదు మూర్ఖుల సమక్షం
సమస్యల తోరణమే మన గుమ్మం
ఎదురీదుతూ చేరాలి గమ్యం



నమిలకొండ నాగేశ్వర్ రావు
మేడ్చల్,
సెల్: 86885 53470

## ప్రబోధయం

(మిత్రాజీ)

ప్రజా సొమ్ము వాడకు
ప్రభుత్వ జీతంతో బతుకు
కుంభకోణాలు చేయకు
కుటుంబం నాశనం చేసుకోకు



– మిత్రాజీ
(ప్రభాకర్‌రావు గుండవరం, అత్వెల్లి, మేడ్చల్ )
ఫోన్ నం. 9949267638



# సక్సెస్ ఫుల్‌గా గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించాలి

- నిబంధనలపై అవగాహన ఉండాలి
- చిన్న తప్పునకు ఆస్కారం ఇవ్వొద్దు
- మొబైల్‌తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు శిక్షణ

**కరీంనగర్, ప్రజానావ:** ఈ నెల 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను అధికారులు సక్సెస్ ఫుల్‌గా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అభ్యర్థుల భవిష్యత్తు దృష్ట్యా చిన్న తప్పునకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్‌లోని మహిళా డిగ్రీ కళాశాలలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల సూపరిం టెండెంట్లు, అబ్జర్వర్లకు శిక్షణ నిర్వహించారు. దీనికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సూపరింటెండెంట్లు, అబ్జ ర్వర్లు టీజీపీఎస్సీ నిబంధనలను క్షుణ్ణంగా తెలు సుకోవాలని పేర్కొన్నారు. ఆ మేరకు జాగ్రత్తగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిం చాలని సూచించారు. ఈ నెల 9న ఉదయం 9 గంటల వరకే పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు విధానం ఉంటుందని తెలిపారు. 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని చెప్పారు. ఉదయం 10:30 గంటల నుంచి ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు కళాశాలల పరీక్ష కేంద్రాల్లో అనవసరమైన వ్యక్తులు పరీక్ష రోజున ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పకడ్బందీగా విధులు నిర్వర్తించా లని పేర్కొన్నారు. ఏ చిన్న తప్పు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష పూర్తయిన తర్వాత ఓఎంఆర్ షీట్లు, హాజరైన అభ్యర్థుల సంఖ్య తేడా రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షకు రెండు రోజుల ముందే సెంటర్ల దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొబైల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదని తెలిపారు. నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్ష ప్రశాంతంగా సాగేలా ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత కేంద్రాల్లోకి అనుమతించా లని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు సరిగా పని చేస్తున్నాయో లేదో ఒక రోజు ముందే చూసుకో వాలని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు కేంద్రాల్లో కనిపిస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు. అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అభ్యర్థుల సిట్టింగ్ ఆరేంజ్మెంట్లు పక్కాగా నిర్వహించాలని, ఇబ్బందు లు పడ కుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ డీ శ్రీ లక్ష్మి, కొండగట్టు జేఎన్టీయూ ప్రొఫెసర్ బీ సతీష్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కాళీచరణ్, పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

- పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి
- చెట్లను ఇష్టారాజ్యాంగా నరికి వేయవద్దు
- వాటిని కాపాడుకుంటేనే మానవాళికి ప్రయోజనం
- ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకోవాలి
- కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- చామనపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి హాజరు



**కరీంనగర్, ప్రజానావ:** ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని, తద్వారా మానవాళికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాలు తలుచుకుంటే ఏ పనైనా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా పెంచిన చెట్లను ఇష్టం వచ్చినట్లు నరికి వేయవద్దని, చిన్న పిల్లలను పెంచినట్లు వాటిని చూసుకోవాలని పేర్కొన్నారు. పొలాల్లో వరి కొయ్యలను కాల్చి వేయవద్దని, ఇలా చేస్తే చెట్లు దెబ్బతింటాయని తెలిపారు. చెట్లతోనే మానవాళికి ఎంతో ప్రయోజనం చేకూరుతున్నదని చెప్పారు. ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే ఇంకుడు గుంతలు, మరుగు దొడ్లు నిర్మించుకోవాలని, పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఎక్కడ పడితే అక్కడ గ్రామాల్లో చెత్తను పడేయవద్దని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఉపాధి హామీ పథకం ద్వారా అనేక పనులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కుక్కలు, కోతుల పట్ల దయ చూపాలని, వాటికి తగిన ఆహారం అందించాలని సూచించారు. ప్రజలందరం కలిసి పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవాళికి ఎంతో లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచే పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టాలని, అలాగే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని పేర్కొన్నారు. ఉపాధి పనులను కూలీలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో శ్రీధర్, డీపీఓ రవీందర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎంపీడీవో సంజీవరావు, ఎంపీఓ జగన్మోహన్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో శోభారాణి, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ ఎంపీ ఆఫీసులో జనజాతర

## బండి సంజయ్‌కు అభినందనల వెల్లువ

**కరీంనగర్, ప్రజానావ:** కరీంనగర్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొందిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ను కలిసి అభినందించేందుకు బుధవారం ప్రజలు, కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలివచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఎంపీ కార్యాలయం సందడిగా మారింది. ఉదయం నుంచే జన జాతర మొదలైంది. పొద్దున్నే సంజయ్ నివాసం వద్దకు భారీగా జనం తరలివచ్చారు. అక్కడి నుంచి ఎంపీ కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్‌ను మధ్యాహ్నం వరకు విరామం లేకుండా ప్రజలు, నాయకులు కలిసి శాలువా కప్పి, పూల బొకేలు అందించి అభినందనలు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి సైతం రాష్ట్ర నాయకులు తరలివచ్చి సంజయ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుగు అఫ్సర్ పాషా, జనగాం జిల్లా అధ్యక్షుడు దశమంత్ రెడ్డితోపాటు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం, యాదవ, గౌడ, మున్నూరుకాపు, దళిత, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంజయ్ ను కలిసి అభినందనలు తెలిపారు. సంజయ్‌తో కలిసి ఫోటోలు దిగారు. జనం తాకిడితో ఎంపీ కార్యాలయం జాతరను తలపించింది. ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎంపీ కార్యాలయంలోనే ఉన్న బండి సంజయ్ సాయంత్రం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.






# నీట్-2024లో అల్ఫోర్స్ అఖండ విజయం



**కరీంనగర్, ప్రజానావ:** ఇటీవల ప్రకటించిన నీట్-2024 ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యద్భుత మార్కులు సాధించారు. ఎన్ హేమంత్ 691 మార్కులు సాధించగా, వీ హాసిని 671, డీ పూజిత 650, ఎన్ కౌశిక్ రెడ్డి 647, పీ అక్షరరెడ్డి 639, వీ శ్రీముఖి 619, మరియాసబ 619, ఏ శ్రీవర్ధిని 613, ఎం కమాలికాప్రీతి 613, ఎన్ జ్ఞానద 604, ఏ అమరేందర్ 598, బీ హాసిత 595, కే శ్రీవిద్య 582, ఎండీ అఫ్హాన్ ఖాన్ 579, ఎన్ సాయిప్రతిజ్ఞ 573, ఎం ప్రతిమ 571, పీ శ్రీనాథ్ 566, షేక్ ఉమ్రా 561, తేజస్వీని 560, మాహిన్ నజ్మీన్ 560 మార్కులు సాధించారు. పీడబ్ల్యూడీ కేటగిరిలో జాతీయ స్థాయిలో సుహృదాఘవ 675వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వీ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నీట్ కోచింగ్లో డాక్టర్స్-30 ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్‌ను అందించిన రెండో సంవత్సరములో అల్ఫోర్స్ విజయపరంపర కొనసాగిస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. 10 మంది విద్యార్థులు 600లకు పైగా మార్కులు, 20 మంది విద్యార్థులు 560పై మార్కులు, 41 మంది విద్యార్థులు 500పై మార్కులు, 86 మంది విద్యార్థులు 450పై మార్కులు సాధించడము విశేషమని గర్వంగా చెప్పారు. సుమారుగా 130 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించగలరని చెప్పారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంటిత దీక్ష, పట్టుదల, కృషితో ఇంతటి ఘన విజయం సాధించినట్టు చెప్పారు. తక్కువ మంది విద్యార్థులతో అధిక సీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. నీట్ అయినా, ఐఐటీ అయినా విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్స్ అని ధీమా వ్యక్తం చేశారు. ఇంతవరకు ప్రకటించిన అన్ని ఫలితాల్లో అల్ఫోర్స్ ముందంజలో ఉందని గర్వంగా చెప్పారు. తెలంగాణ రాష్ట్రములో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న అల్ఫోర్ను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ తమ పిల్లలను అల్ఫోర్స్ చేర్పిస్తున్నందుకు వారికి మన స్ఫూర్తిగా కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. రాబోయే కాలములో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు సాధించేలా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ అణిముత్యాలను అభినం దిస్తున్నట్టు చెప్పారు. అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




### మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ముత్యాల జగన్ రెడ్డి

**గన్నేరువరం, ప్రజానావ:** కరీంనగర్ జిల్లా, గన్నేరువరం మండల కేంద్రంలోని పత్తి దుర్గాప్రసాద్ భార్య అయిన పత్తి మమత ఇటీవల మరణించగా, బుధవారం మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను, మృతిరాలి తండ్రి టేకు జోగయ్య, సోదరుడు టేకు అనిల్ ను కలిసి పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నేరువరం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నగునూరి శంకర్, నాయకులు మునిగంటి సత్తయ్య, బామండ్ల రాజు, బోయిని మల్లయ్య, పుల్లెల రాము, గంట గౌతమ్, కుర్ర హరీష్, మఠం రాజు, బుర్ర రవి, తదితరులు పాల్గొన్నారు.

# కల్కి ట్రైలర్ జూన్ 10న విడుదల

## ఆసక్తి పెంచుతున్న మూవీ ప్రమోషన్స్



ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ట్రెండ్ అవుతున్నాయి. వాటితో పాటు 'కల్కి' హ్యాష్ ట్యాగ్ కూడా ఎక్స్‌లో ట్రెండింగ్ అవుతోంది. దీనికి కారణం సినీప్రియులను ఖుష్ చేస్తూ.. 'కల్కి 2898 ఏడీ' చిత్రబృందం ఓ అప్‌డేట్‌ను పంచుకోవడమే. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ ఓ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకుంది మూవీ యూనిట్. ఈ సినిమా ట్రైలర్ జూన్ 10న విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్‌ను షేర్ చేసింది. ఇప్పటికే విడుదలైన దీని టీజర్, ప్రత్యేక వీడియోలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఇప్పుడు ట్రైలర్ వాటిని రెట్టింపు చేయడం ఖాయమని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. ట్రైలర్‌ను థియేటర్‌లో ప్రదర్శించనున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఏపీలో ఎక్కువ థియేటర్లలో దీన్ని ప్రదర్శించాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. దీంతో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను భారీ స్థాయిలో దీన్ని నిర్వహించాలని ఎలాన్ చేస్తున్నారని సమాచారం. అది కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్వహించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు కల్కి టీమ్ ప్రమోషన్ జోరు పెంచింది. సినీ సెలబ్రిటీల పిల్లలకు ఈ సినిమాలోని బుజ్జి, భైరవాల గిఫ్ట్‌లను పంపుతోంది. ఇప్పటికే రామ్ చరణ్, మహేశ్‌బాబు కుమార్తెలు ఈ బహుమతి అందుకోగా.. తాజాగా స్టార్ హీరో యశ్ పిల్లలు కూడా బుజ్జి-భైరవ స్టికర్లు అందుకున్నారు. త్వరలోనే మరికొంతమంది ఈ బహుమతులు అందుకోనున్నారు. ప్రచారంలో భాగంగానే తాజాగా 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో టీమ్ యానిమేటెడ్ సిరీస్ తీసుకొచ్చింది.

అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. ప్రభాస్ సరసన దీపిక పదుకొణె నటిస్తుం డగా.. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే అమితాబ్ బచ్చన్, పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## బాబు, పవన్‌లకు

# జూనియర్ ఎన్టీఆర్ విషెస్



చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు జూనియర్ ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అసాధారణ విజయాన్ని సొంతం చేసుకున్న కూటమికి చిత్ర పరిశ్రమ నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్‌లను అభినందిస్తూ సినీ ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తాజాగా ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు. చారిత్రాత్మకమైన విజయాన్ని సాధించినందుకు ప్రియమైన చంద్రబాబు మావయ్యకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ ఈ విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నా. అద్భుతమైన మెజారిటీతో గెలిచిన నారాలోకేశ్‌కు, మూడోసారి ఘన విజయం సాధించిన బాలకృష్ణ బాబాయ్‌కి, ఎంపీలుగా గెలిచిన శ్రీ భరత్, పురందేశ్వరి అత్తకు శుభాకాంక్షలు. అలాగే ఇంతటి ఘన విజయాన్ని సాధించిన పవన్ కల్యాణ్‌గారికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ కృషి, పట్టుదల ఆంధప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుని కచ్చితంగా మెరుగుపరుస్తుందని ఆశిస్తున్నా. వరుసగా మూడోసారి హిందూపురం శాసనసభ్యుడుగా అఖండ విజయం సాధించిన నందమూరి బాలకృష్ణ బాబాయ్‌కు శుభాకాంక్షలు. భారీ మెజారిటీతో గెలుపొందిన నారాలోకేష్, శ్రీ భరత్, పురందేశ్వరి అత్త గారికి నా శుభాకాంక్షలు. అలాగే జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ గారికి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించినందుకు నా శుభాకాంక్షలను నందమూరి కల్యాణ్‌రామ్ తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్డీయే కూటమికి, ఆంధప్రదేశ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు. ఆ దేవుడి ఆశీస్సులు మీపై ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు నాగార్జున వెల్లడించారు. దార్శనికుడు చంద్రబాబుకు శుభాకాంక్షలు. అద్భుతమైన విజయం సాధించారని రామ్‌చరణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి సభ్యులందరికీ విజయాభినందనలు. చంద్రబాబు, పురందేశ్వరి, పవన్ కల్యాణ్‌లకు ప్రత్యేక అభినందనలు అని పరుచూరి గోపాలకృష్ణ తెలిపారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరితో దిగిన ఫొటోను గాయని స్మిత షేర్ చేసి విషెస్ చెప్పారు.

## బెంగాల్ రాజకీయాల్లో నటి రచన మోత

### టిఎంసి ఎంపిగా అఖండ విజయం

తెలుగులో పలు సినిమాల్లో నటించి మెప్పించిన బెంగాలీ నటి రచన బెనర్జీ అక్కడి రాజకీయాల్లో చరిత్ర సృష్టించింది. తొలి ప్రయత్నంలోనే మరో నటి బీజేపీ అభ్యర్థి లాకెట్ ఛటర్జీపై 70 వేల ఓట్ల మెజార్టీ తేడాతో విజయం సాధించి వార్తల్లో నిలిచింది. బెంగాలీలో సుమారు 200 వరకు చిత్రాల్లో నటించిన రచన ఓడియాలోనూ ఎక్కువ చిత్రాలు చేసి మంచి పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాలలోనూ నటించింది. గతంలోనూ తెలుగు సినిమాల్లో నటించిన నవనీత్ రానా మహారాష్ట్ర అమరావతి నుంచి ఎంపీగా గెలిచిన విషయం అందరికి తెలిసిందే. తెలుగులో ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో జేడీ చక్రవర్తి హీరోగా వచ్చిన నేను ప్రేమిస్తున్నాను అనే చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రచనా బెనర్జీ ఇక్కడ డజన్‌కు పైగానే చిత్రాలు చేసింది. వీటిలో చిరంజీవితో బావగారు బాగున్నారా, బాలకృష్ణతో సుల్తాన్ వంటి సినిమాలతో పాటు కన్యాదానం, పిల్ల నచ్చింది, ఎస్వీ కృష్ణారెడ్డి అభిషేకం చిత్రాల్లో నటించి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. తెలుగులో చివరగా 2002లో వచ్చిన లాహిరి లాహిరిలో సినిమాలో సుమన్ సరసన నటించిన రచన ఆ తర్వాత తెలుగులో కనిపించ లేదు. తన రాష్ట్రంలో సినిమాలు, టీవీ షోలతో బీజీ అయింది.



## కాంతారాలో మెప్పించిన

# సప్తమి గౌడ

### వాక్సిన్ వార్‌లో కీలక భూమిక

కన్నడ నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించి, కథానాయకుడిగా నటించిన 'కాంతారా' ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఒక్క కన్నడంలోనే కాకుండా, ఆ సినిమా తెలుగుతో పాటు, మిగతా భాషల్లో సూపర్ డూపర్ హిట్ అయింది. అందులో రిషబ్ శెట్టి సరసన సప్తమి గౌడ అనే ఆమె కథానాయకురాలిగా నటించింది. రిషబ్ శెట్టి తో పాటు, సప్తమి గౌడకి కూడా మంచి పేరు వచ్చింది ఆ సినిమాలో. ఒక పల్లెటూరి అమ్మాయిగా, తరువాత ఫారెస్ట్ గార్డు గా సెలక్టు అయి, తన ఊరి వాళ్ళకి వ్యతిరేకంగా పోరాడాల్సి వచ్చినప్పుడు, ఎటువంటి భావోద్వేగాలు ఉంటాయి, అవన్నీ చక్కగా చేసి చూపించింది సప్తమి గౌడ. ఆ సినిమాలో రిషబ్ శెట్టికి జోడీగా నటించిన సప్తమి గౌడకి అది రెండో సినిమా. అంతకుముందు ఆమె 'పాప్ కార్న్ మంకీ టైగర్' అనే సినిమా మాత్రం చేసింది. రెండో సినిమా అయినా ఎంతో అనుభవం వున్న నటిలా చాలా చక్కని నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది సప్తమి గౌడ.'కాంతారా' తరువాత సప్తమి గౌడ 'వాక్సిన్ వార్' అనే సినిమాలో నటించింది. ఇది దక్షిణాది భాషలతో పాటు, హిందీలో కూడా నిర్మించారు, అక్కడ కూడా విడుదల చేశారు. ఇది ఒక వైద్య వృత్తికి సంబంధించిన సినిమా. ఇందులో కోవిడ్ వ్యాధి వచ్చినప్పుడు ఆ వ్యాధి నివారణ కోసం శాస్త్రవేత్తలు ఎలా వ్యాధిని కనిపెట్టారు, వారికి కలిగిన అవరోధాలు, ఇంకా అటువంటి విషయాలతో ఈ సినిమా నిర్మించారు. వివేక్ అగ్నిహోత్రి ఈ సినిమాకి దర్శకుడు.

# చేజారిన దేవదాసు పార్వతి పాత్ర

### ఆనాటి జ్ఞాపకాలు నెమరేసుకున్న షావుకారు జానకి



అనుకోకుండా వచ్చిన అవకాశం.. అనుకోకుండానే చేజారింది. షావుకారు జానకి విషయంలో దేవదాసు చిత్రం సమయంలో జరిగింది. నిజానికి తొలుత షావుకారు జానకిని పార్వతి పాత్రకు ఎంపిక చేశారు ఏమయ్యిందో కానీ తరవాత సావిత్రిని ఎంపిక చేశారు. మొత్తానికి చిత్ర పరిశ్రమలో ఎవరి అదృష్టం ఎలా, ఎప్పుడు తలుపు తడుతుందో ఎవరూ చెప్పలేరు. ఒక్క సినిమా చాలు నటుల జీవితాలు మారిపోవడానికి. 'షావుకారు' చిత్రాన్నే తన ఇంటి పేరుగా మార్చుకుని ఎన్నో అద్భుతమైన పాత్రల్లో మెప్పించారు జానకి. ఇక అక్కినేని నాగేశ్వరరావు నటించిన 'దేవదాసు' గురించి చెప్పడానికి పదాలు సరిపోవు. దేవదాసుగా అక్కినేని, పార్వతిగా సావిత్రి ఆ పాత్రల్లో జీవించేశారు. అయితే, ఈ పాత్రకు తొలుత అనుకున్నది షావుకారు జానకినేనట. ఓ సందర్భంలో దీని గురించి జానకి పంచుకున్నారు. 'దేవదాసు' ప్రారంభించనున్న కాలంలో ఒకనాడు నిర్మాత డి.ఎల్. నారాయణ, రచయిత సముద్రాల మా ఇంటికి వచ్చారు. విషయం వివరించి, నన్ను పార్వతి పాత్ర ధరించమన్నారు. నాగేశ్వరరావు దేవదాసుగా నటిస్తారని, తక్కిన పాత్రలను ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. చాలా సంతోషించాను. నాకు గొప్పపాత్ర లభించిందని తెగ సంబరపడి పోయాను. అందుకు వారికి ధన్యవాదాలు కూడా తెలిపాను. 'ఓ దేవదా..' పాట రికార్డయితే, ఆ పాటను టేప్ రికార్డులో పంపారు. నేను వింటూ రోజూ సాధన చేయటం మొదలు పెట్టా. షూటింగ్ తేదీలను ఖరారు చేశారు. ఒకరోజు ఒకాయన మా ఇంటికి వచ్చి 'దేవదాసు'లో పార్వతి మీరు కాదు. ఇంకొక నటి చేస్తున్నారు' అని చెప్పి టేప్ రికార్డరు పట్టుకుపోయారు. నేను చాలా కుంగిపోయాను. ఆ తర్వాత ఆ పాత్రను సావిత్రి చేస్తున్నట్లు విన్నాను. అయితే, సినిమా చూశాక, ఒక గొప్ప నటి పార్వతి పాత్రలో అద్భుతంగా రాణించిందని సావిత్రిని మనసారా కౌగిలించుకొని, అభినందిచాను' అంటూ పార్వతి పాత్రను తాను చేయకపోవడం వెనుక కారణాన్ని చెప్పుకొచ్చారు.



# రిజర్వేషన్ల రద్దు ప్రచారంతో దెబ్బతీసిన కాంగ్రెస్

**సమర్థంగా తిప్పికొట్టడంలో బీజేపీ వైఫల్యం**

**న్యూఢిల్లీ, జూన్ 5 :** సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి ఎన్‌డికు గట్టి పోటీని ఇచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యంలో మోడీ ద్వయం అన్నీ మరచి రాజకీయాలు చేశారు. ఎదుటి పార్టీలను ఆర్థికంగా దెబ్బతీయడం, వారిని కేసుల్లో ఇరికించి లోపల పెట్టడం వంటటి దుశ్చర్యలను ఇకనైనా మానుకోవాలి. పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను కూల్చడం జరగకుండా చూసుకోవాలి. సంకీర్ణ పార్టీలు కూడా బాధ్యతగా నడుచుకోవాలి. ఎన్నికల్లో ఓటమికి గల అంశాలను బిజెపి విశ్లేషించుకుని ముందుకు సాగితే మంచిది. ప్రధానంగా యూపీ, మహారాష్ట్ర, బంగాల్‌లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చింది. ఈ మూడు రాష్ట్రాలతోపాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ బీజేపీపై అనేక అంశాలు ప్రభావం చూపినప్పటికీ.. ప్రధానంగా రిజర్వేషన్ల అంశం వెంటాడింది. దేశంలో ఆదివాసీలు, దళితుల జనాభా ఎక్కువ కాగా.. గత రెండు ఎన్నికల్లోనూ ఆ రెండు సామాజిక వర్గాలు బీజేపీకి మద్దతు ఇచ్చాయి. కానీ.. ఈ దఫా ఎన్నికలకు ముందు కొంతమంది బీజేపీ నేతలు రిజర్వేషన్లపై చేసిన కామెంట్స్ విపక్షాలకు ప్రాణం పోశాయి. రాజ్యాంగాన్ని మార్చివేస్తామన్న బీజేపీ నేతల మాటలను ప్రధాన అస్త్రంగా మార్చుకున్నాయి. రిజర్వేషన్లను రద్దు అంశాలన్ని ఇండి కూటమి మారుమూల ప్రాంతాల్లోకి బలంగా తీసుకెళ్లింది. దాంతో.. తమ రిజర్వేషన్లపై బీజేపీ ప్రభావం చూపిస్తుందన్న ఆందోళనతో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. అయితే.. కాంగ్రెస్ విమర్శలను ప్రధాని మోదీతోపాటు అగ్రనేతలు తిప్పికొట్టినా పార్టీ యంత్రాంగం ఆయా వర్గాల్లోకి తీసుకెళ్లడంలో విఫలమైంది. పార్టీ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం, భారత రాజ్య వ్యవస్థ అప్రజాస్వామిక స్వభావం, లోపభూయిష్టమైన ఆర్థికాభివృద్ధి నమూనా, మన అస్తిత్వ ప్రాకృతిక ప్రాతిపదికల విధ్వంసం... ఈ సమస్యల మూలాలు మన రిపబ్లిక్ నిర్మాణ వ్యవస్థల్లో ఉన్నాయి. వాటికి ప్రధాన బాధ్యత దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీదే. అయితే 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తరువాత అవి మరింతగా విషమించాయి. పర్యవసానంగా దేశ పురోగతి బాగా కుంటువడింది. గవర్నర్ వ్యవస్త వివాదాస్పదంగా మారింది. ఇందిరాగాంధీ హయాంలో అధికరణ 356ను తరచుగా ఉపయోగించడం జరిగిందని కూడా బీజేపీ శ్రేణులు ఫిర్యాదు చేస్తుంటాయి. అయితే బీజేపీయేతర పార్టీల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం శత్రుత్వ భావంతో వ్యవహరించడం జరిగింది. ఇప్పుడది మానుకోవాలి. బీజేపీ పాలనలో లేని రాష్ట్రాల న్యాయబద్ధ హక్కులను ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్తిగా ఉపేక్షిస్తున్నారు. గవర్నర్లుగా నియమితులయిన పెద్ద మనుషులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను చికాకు పెట్టేలా చీటికీ మాటికీ అనేక అవరోధాలు కల్పిస్తున్నారు. ఇదిలావుంటే.. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదంతోనూ బీజేపీ భారీ మూల్యం చెల్లించుకున్నట్లే తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ, అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్ర నేతలంతా తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక.. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ పెద్దయెత్తున ప్రచారం చేశారు. ఎక్కడికి వెళ్లినా.. ఏ సభలో మాట్లాడిన.. బీజేపీ అగ్ర నేతలంతా ముస్లిం రిజర్వేషన్ల రద్దు చేస్తామని ఘంటాపథంగా చెప్పడంతో ఆయా వర్గాల్లో భయాందోళన నెలకొంది. దాంతో.. ముస్లిం వర్గాలన్నీ బీజేపీకి వ్యతిరేకంగా ఓటింగ్ చేసినట్లు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. దానికి.. యూపీ, మహారాష్ట్ర, బంగాల్‌లో సీట్లు తగ్గడమే నిదర్శనమని అంచనా వేస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదంతో బీజేపీకి మేలుకంటే కీడే ఎక్కువ జరిగిందని చెప్పుకొస్తున్నారు. రిజర్వేషన్లకు ఎక్కడ నష్టం వాటిల్లుతుందోనని భావించిన ఆయా వర్గాలు.. బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లు వేయడం.. కాంగ్రెస్‌కు ప్లస్ పాయింట్‌గా మారింది. ఇంకా చెప్పాలంటే.. యూపీలో కాస్త ముస్లిం ఓటర్లు ఎక్కువ. గత ఎన్నికల్లో యూపీలోని మెజార్టీ ముస్లింలు బీజేపీని ఆదరించారు. గంపగుత్తగా కమలం పార్టీ ఖాతాలో ఓట్లు వేశారు ముస్లింలు. కానీ.. ఈ ఎన్నికల్లో ఎప్పుడైతే.. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదాన్ని బీజేపీ భుజానకెత్తుకుందో అప్పటినుంచి ఆయా వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ క్రమంలో.. గతంలో బీజేపీకి ఓట్లు వేసిన ముస్లిం వర్గాలు.. ఈ సారి కాంగ్రెస్ ఆధ్వర్యంలోని.. ఇండి కూటమి వైపునకు మళ్లారు. దాంతో.. 400 సీట్లు అని ప్రచారం చేసిన బీజేపీ.. కనీసం 300 మార్క్‌ను కూడా దాటలేకపోయిందని చెప్పొచ్చు. యూపీ, బెంగాల్, మహారాష్ట్రలో ముస్లిం ఓటర్లు ఎక్కువ ఉండగా.. బీజేపీ అనుకున్న రేంజ్‌లో సీట్లు సాధించలేకపోయింది.

# లోక్‌సభ విజేతల రికార్డుల మోత


- అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో రికార్డు నమోదు
- పది లక్షల 8వేల 77 ఓట్ల మెజారిటీ సాధించిన లాల్వానీ

**న్యూఢిల్లీ, జూన్ 5 :** లోక్‌సభ ఎన్నికల్లో బంపర్ మెజారిటీలు సాధించిన వారి గురించి చర్చ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. కొందరు అభ్యర్థులు లక్షల్లో మెజార్టీలు అందుకున్నారు. ఎవరూ ఊహించని విధంగా మెజారిటీలతో రికార్డులను సొంతం చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బీజేపీ నేత శంకర్ లాల్వానీకి ఏకంగా పది లక్షల 8వేల 77 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఇది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇక్కడ నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతిరామ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ అభ్యర్థి బరిలో లేకపోవడంతో, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు నోటాకు ఓటేశారు. నోటాకు రెండు లక్షల 18వేల 676 ఓట్లు పడటం రికార్డు. మెజారిటీ ఒక రికార్డు అయితే, నోటాకు ఇన్ని ఓట్లు రావడం మరో రికార్డు. అసోంలోని ధుబ్రిలో రకీబుల్ హుస్సేన్‌కు కూడా ధమాకా మెజారిటీ వచ్చింది. ఆయనకు ఏకంగా పది లక్షల 12 వేల 476 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఈయన ఏకంగా ఆలిండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధినేత బద్రుద్దీన్ అజ్మల్‌పై ఈ స్థాయిలో గెలుపొందడం హైలైట్. మధ్యప్రదేశ్ ప్రజలు మామాజీ అని పిలుచుకునే మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ప్రజాదరణ ఏమాత్రం తగ్గలేదని రుజువైంది. విదిశ నుంచి పోటీచేసిన మామాజీకి ఏకంగా ఎనిమిది లక్షల 21వేల 408 మెజారిటీ వచ్చింది. ఇందుకు బీజేపీ హవా కూడా కారణమైంది. గుజరాత్ నవసారి నుంచి పోటీచేసిన అఖీ పాటిల్ ఏకంగా ఏడు లక్షల 73వేల 551 ఓట్ల మెజారిటీ సాధించారు. ఇక కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేతల్లో ఒకరైన అమిత్ షా, బంపర్ విక్టరీ కొట్టారు. గాంధీనగర్ నుంచి బరిలోకి దిగిన అమిత్ షాకు ఏకంగా ఏడులక్షల 44వేల 716 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఎన్నికల ప్రచారంలో దేశమంతటా ప్రచారం చేసినా, తన నియోజకవర్గానికి పెద్దగా సమయం కేటాయించలేదు. అయినా గాంధీనగర్ ప్రజలు ఆయన్ను రికార్డుస్థాయిలో ఆశీర్వదించారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అల్లుడు, టిఎంసి నాయకుడు అభిషేక్ బెనర్జీ భారీ విక్టరీ కొట్టారు. డైమండ్ హార్బర్ నుంచి ఆయన పోటీచేసిన అభిషేక్ బెనర్జీకి ఏడు లక్షల 10వేల 930 ఓట్ల మెజారిటీ వచ్చింది. తెలుగురాష్ట్రాల్లో బంపర్ మెజారిటీలో కొత్త రికార్డు నమోదైంది. సీనియర్ నాయకుడు జానారెడ్డి కొడుకు రఘువీర్ రెడ్డికి నల్గొండలో ఏకంగా ఐదు లక్షల 59వేల 905 ఓట్ల మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్‌కు కంచుకోటవంటి నల్గొండలో తిరుగులేని మెజారిటీ వచ్చింది.

# విద్యా, వైద్య రంగాలను సంస్కరించాలి

**గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి**

**సంకీర్ణ ప్రభుత్వం దీన్నొక బాధ్యతగా తీసుకోవాలి**



**న్యూఢిల్లీ, జూన్ 5 :** దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాసవస్తువుగా మారింది. ఇలాంటి అసమనాతలను రూపుమాపేందుకు సంకీర్ణ పాలకులు చిత్తశుద్దితో కృషి చేయాలి. ఇప్పుడు కేవలం బీజేపీ పాలనలాగా కాకుండా ఎన్‌డీఏ పాలనలాగా అన్ని పార్టీలు బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంది. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన వేళ ఇది. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్యరంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసు కోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. గ్రామాలను విద్య,వైద్యపరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేలా చేయాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ప్రజలు సంపూర్ణత సాధించేలా పథకాలు అమలు కావడం లేదు. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ కూడా ఇంకా దారిద్యం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటి స్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. నిజా నికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపం లో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనా న్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారిం చకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. ఇంతగా డబ్బు ఎక్కడి నుంచి వస్తుందో గమనించాలి. రాజకీయాలు చేసేవారికి వస్తున్న డబ్బుపై దృష్టి సారించాలి. అన్నిరంగాల్లో మనం ముందం జ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకు రాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడతాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేస్తూ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఉమ్మడిగా ముందుకు సాగాల్సి ఉంది. అప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని గుర్తించాలి.

# బీజేపీని దెబ్బకొట్టిన యూపీ

- సీట్లను కొల్లగొట్టిన ఇండియా కూటమి
- కొత్త భాగస్వాముల కోసం చూపు



**లక్నో, జూన్ 5 :** బీజేపీ ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉత్తరప్రదేశ్ ప్రజలు ఈసారి ఆ పార్టీకి చేదు ఫలితాలను మిగిల్చారు. రామాలయ నిర్మాణం కూడా రక్షించలేక పోయింది. యూపిలో ముస్లింలు, యాదవులు, ఎస్సీలు, ఎస్టీలు రిజర్వేషన్ల భయంతో వ్యతిరేకంగా ఓటేశారని అంచనా వేస్తున్నారు. యోగి పాలన భేషుగ్గా ఉన్నా ప్రజలకు కొత్త భయాలు వెన్నాడాయని అంటున్నారు. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు కలిగిన రాష్ట్రంలో బీజేపీ భారీగా సీట్లు కోల్పోయింది. యూపీలోని మొత్తం 80 నియోజకవర్గాలకు గానూ బీజేపీ 2014లో 71 స్థానాలను, 2019లో 62 స్థానాలను గెలుచుకున్నది. ఈ ఎన్నికల్లో మాత్రం బీజేపీ 74 స్థానాల్లో పోటీ చేసి 33 స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీ పొత్తు ఇక్కడ బీజేపీ సీట్లకు భారీగా గండి కొట్టింది. అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ అనూహ్యంగా పుంజుకున్నది. అయోధ్య రామమందిర నిర్మాణం బీజేపీకి రాజకీయంగా లాభం చేకూర్చలేదు. ఆ పార్టీ గొప్పగా చెప్పుకున్న యోగి ఆదిత్యనాథ్ బుల్డోజర్ పాలసీ బెడిసికొట్టింది. రాష్ట్రం నుంచే పోటీ చేసినప్పటికీ మోదీ మ్యాజిక్ ఈసారి పని చేయలేదు. అప్నాదల్(సోనేవాల్), ఆర్‌ఎల్‌డీ, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ, నిషాద్ పార్టీలతో పొత్తు కుదుర్చుకొని, సామాజిక సమీకరణాలను అనుకూలంగా మార్చుకునేందుకు కమలం పార్టీ చేసిన ప్రయత్నాలు కూడా అంతగా ఫలించలేదు. ఉత్తరప్రదేశ్‌లో పదేండ్ల తర్వాత మొదటిసారి బీజేపీ దూకుడుకు బ్రేకులు పడ్డాయి. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీల పొత్తు ఇండియా కూటమికి సత్ఫలితాలను ఇచ్చింది. 2014లో కేవలం 5 స్థానాలు, 2019లో 5 స్థానాలకే పరిమితమైన సమాజ్‌వాదీ పార్టీ ఈసారి 62 స్థానాల్లో పోటీ చేసి ఏకంగా 37 స్థానాలను కైవసం చేసుకుంది. 2019లో ఒకే ఒక్క స్థానానికి పరిమితమై ఉనికి కోల్పోయే స్థితిలో ఉన్న కాంగ్రెస్ ఈసారి ఆరు స్థానాలను గెలుచుకుంది. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఓడిపోయిన అమేథీలో ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీలాల్.. స్మృతి ఇరానీని ఓడించారు. ఇకపోతే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంతగా బలం ఇండియా కూటమికి లేదు. అయినా రాయి వేదద్దామన్న ఆలోచనతో పావులు కదుపుతోంది. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైనన్నీ సీట్లు సాధించినా.. ఏ పార్టీకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజారిటీ మాత్రం దక్కలేదు. ఈ నేపథ్యంలో సంకీర్ణ సర్కారు ఏర్పాటుకు ఎన్డీఏ సిద్ధమవుతుంటే, ఎన్డీఏలోని కీలక భాగస్వామ్య పక్షాలైన జేడీయూ, టీడీపీని తమవైపు తిప్పుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలపై ఇండియా కూటమి పావులు కదుపుతోంది.

# చంద్రబాబు ఇంటివద్ద సందడి

- సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీష్ గుప్తా అభినందనలు
- ఎమ్మెల్యేలు, ఎంపీల రాకతో పండగ వాతావరణం
- భద్రతను కట్టుదిట్టం చేసిన అధికారులు

**అమరావతి, ప్రజానావ:** సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.. బుధవారం ఉదయం చంద్రబాబు నివాసానికి వెళ్లిన ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా.. మర్యాదపూర్వకంగా కలిసి అబినందనలు తెలిపారు. ఇక, చంద్రబాబును కలిసిన వారిలో పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు.. మాజీ డీజీపీ ఆర్పీ ఠాగూర్ సైతం కాబోయే ఏపీ సీఎంకు శుభాకంక్షలు తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబును కలిసేందుకు ప్రభుత్వ ఉన్నతాధికారులు, గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆయన నివాసానికి చేరుకున్నారు. సీఎస్ జవహర్ రెడ్డి, మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ చంద్రబాబు నివాసానికి వచ్చారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపేందుకు అక్కడికి చేరుకున్నారు. పర్యావరణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ చంద్రబాబుని కలిసేందుకు ఉండవల్లిలోని ఆయన ఇంటికి వచ్చారు. అలాగే గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున తరలివచ్చారు. నందమూరి బాలకృష్ణ, కేశినేని చిన్ని, బోండా ఉమా, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, నక్కా ఆనంద్ బాబు, గద్దె రామ్మోహన్, కొలుసు పార్థసారథి.. చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. డోలా బాలవీరాంజనేయ స్వామి, ధూళిపాళ్ల నరేంద్ర, పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, జూలకంటి బ్రహ్మారెడ్డి, అయితా బత్తుల ఆనందరావు, బోడె ప్రసాద్, అనగాని సత్యప్రసాద్ తదితరులు వచ్చారు.

దీంతో టీడీపీ అధినేత చంద్రబాబు ఇంటి వద్ద సందడి వాతావరణం చోటు చేసుకుంది. మం గళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టించింది. సునామీల దూసుకెళ్లింది. వైసీపీ ని 11 స్థానాలకు పరిమితం చేసి.. చంద్రబాబు నివాసం వద్ద భద్రతను అధికారులు మరింత పెంచారు.



# అహంకారంపై అంకుశం

- అక్రమాలపై ప్రజల త్రివిక్రమావతారం
- తెలంగాణ తరహాలోనే ఏపీలోనూ తీర్పు
- ప్రజల నాడి పట్టలేక పోయిన వైకాపా నేతలు

**అమరావతి, ప్రజానావ:** ప్రజలు కేవలం డబ్బుల పందేరాన్ని కాకుండా అభివృద్ధిని కూడా కోరుకుంటారని, అలాగే అరాచకాలను సహించరని ఎపి ప్రజలు స్పష్టం చేశారు. జగన్ ఇంత ఘోరంగా ఓడిపోవడా నికి ఈ రెండూ కారణమని రాజకీయ వేత్తలు విశ్లేషిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ ముందే ఈ విషయం చెప్పారు. కేవలం డబ్బులు పందేరం చేసి, అభివృద్ధిని పక్కన పెట్టరాదన్నారు. అలాగే నిరంకుశ, అక్రమాల ను కూడా సమించరని అర్థం అయిపోయింది. ప్రజ లు దేనినైనా సహిస్తారు కానీ.. అహంకారాన్ని ఉపేక్షించబోరనడానికి తెలంగాణ, ఏపీ ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తమకు తిరు గులేదు అన్ని స్థానాల్లో విజయం మాదే.. అభ్యర్థికంటే తనను చూసే ఓటేస్తారని తెలంగాణలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ భావించారు. కానీ ప్రజలు మాత్రం అభివృద్ధి, సంక్షేమం పక్కనపెడి తే అహంకారాన్ని సహించబోమని తీర్పునిచ్చారు. ప్రతిపక్షాలను పట్టించుకోకుండా.. ప్రజలను చిన్నచూపు చేసే నాయకులు మాకొద్దని తిరస్కరించారు. వ్యవస్థలను తప్పుదోవపట్టించి.. రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటే సహించేది లేదంటూ కేసీఆర్‌ను గద్దె దించారు. ప్రస్తుతం ఏపీ ఎన్నికల ఫలితాల్లోనూ అదే పరిస్థితి కనిపించింది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రఅభివృద్ధిని పక్కనపెట్టి.. రాజకీయ కక్ష తీర్చుకోవడానికి వ్యవస్థలను ఉపయోగించుకున్నారనేది బహిరంగ రహస్యం. తప్పుడు కేసులతో ప్రతిపక్ష నాయకులను జైల్లో పెట్టి వేధింపులకు గురిచేయడం ప్రజలకు నచ్చలేదు. ప్రజాపాలన అందిచమని అధికారం ఇస్తే ప్రజలను, రాష్ట్ర అభివృద్ధి గాలికొదిలేసి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేయడాన్ని ప్రజలు తిరస్కరించారనేది ఎన్నికల ఫలితం స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలో తాము కోరుకుంటున్న విధంగా ఏపీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనపై ఓటర్లు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ఫలితాలు స్పష్టం చేశాయి. సంక్షేమ పథకాల పేరుతో వేల కోట్ల రూపాయిలు నేరుగా ప్రజల ఖాతాల్లో వేసినా ఓట్లు పడకపోవడం వైసీపీ అధినేత జగన్‌ను ఆశ్చర్యం కలిగించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్దపొందిన లబ్ధిదారులు ఓట్లు వేస్తారని భావించిన జగన్ ఆశలు నెరవేరలేదు. ఐదేళ్లలో దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేశామని జగన్ చెప్పుకున్న గొప్పలను ప్రజలు విశ్వసించ లేదు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి.. రాజధా ని విషయంలో జగన్ నిర్ణయాన్ని ప్రజలు తప్పుపట్టారనేది ఎన్నికల ఫలితాలు తెలియ జేస్తున్నాయి.

www.prajanaava.in || హైదరాబాద్ గురువారం, జూన్ 6, 2024 || ప్రజానావ ప్రతి అక్షరం జనం కోసం..




# భారత్ శుభారంభం



## తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై విజయం

## అర్ధ సెంచరీతో ఆకట్టుకున్న కెప్టెన్ రోహిత్

**న్యూయార్క్:** టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా శుభారంభం చేసింది. గ్రూప్-ఏలో భాగంగా ఐర్లాండ్‌తో బుధవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. పిచ్ కండిషన్స్ తగ్గట్లు బౌలింగ్, బ్యాటింగ్ చేసిన టీమిండియా ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 16 ఓవర్లలో 96 పరుగులు చేసింది. ఐర్లాండ్ బ్యాటర్లలో గెరాత్ డెలానీ(14 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 26), జోష్ లిటిల్(13 బంతుల్లో 2 ఫోర్లతో 14), కర్టిస్ కాంఫెర్(8 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 12) మాత్రమే రెండెంకల స్కోర్ చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. పిచ్ నుంచి లభించిన సహకారంతో భారత బౌలర్లు.. హార్దిక్ పాండ్యా(3/27), జస్‌ప్రీత్ బుమ్రా(2/6), అర్ష్ దీప్ సింగ్(2/35), మహమ్మద్ సిరాజ్(1/13), అక్షర్ పటేల్(1/3) నిప్పులు చెరిగారు.

### రోహిత్ హాఫ్ సెంచరీ..

అనంతరం లక్ష్యచేధనకు టీమిండియా 12.2 ఓవర్లలో వికెట్ నష్టానికి 97 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. రోహిత్ శర్మ(37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 52 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగాగా.. రిషభ్ పంత్(26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36 నాటౌట్) సత్తా చాటాడు. విరాట్ కోహ్లీ(1), సూర్యకుమార్ యాదవ్(2) తీవ్రంగా నిరాశపరిచారు. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అడైర్, బెన్ వైట్ తలో వికెట్ తీసారు.

### నిరాశ పరిచిన కోహ్లీ..

97 పరుగుల స్వల్ప లక్ష్య చేధనలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. రోహిత్ శర్మ దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించాడు. తొలి ఓవర్‌లో రోహిత్ ఇచ్చిన కష్టతరమైన క్యాచ్‌ను ఐర్లాండ్ సెకండ్ స్లిప్ ఫీల్డర్ అందుకోలేకపోవడంతో బౌండరీ వచ్చింది. రెండో ఓవర్‌లో రోహిత్ వరుసగా 6, 4 బాది 15 పరుగులు పిండుకున్నాడు. మార్క్ అడైర్ వేసిన మూడో ఓవర్‌లో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో విరాట్ కోహ్లీ(1) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్‌తో రోహిత్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ



ఇద్దరూ ఆచితూచి ఆడటంతో టీమిండియా పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 39 పరుగులు చేసింది.

### రోహిత్‌శర్మకు గాయం..

జోషువా లిటిల్ వేసిన 9వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లు బాదిన రోహిత్.. మరుసటి ఓవర్ బౌండరీ బాది 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రోహిత్ శర్మ మోచేతికి బంతి బలంగా తాకడంతో అతను రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. క్రీజులోకి సూర్య రాగా.. రిషభ్ పంత్ దూకుడుగా ఆడాడు. సూర్య(2) సైతం భారీ షాట్ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. శివమ్ దూబే సాయంతో రిషభ్ పంత్ భారీ సిక్సర్ బాది భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

### చరిత్ర సృష్టించిన బుమ్రా

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యధిక మెయిడిన్ ఓవర్లు వేసిన భారత బౌలర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా రికార్డ్ సాధించాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా ఐర్లాండ్‌తో బుధవారం జరిగిన గ్రూప్-ఏ లీగ్ మ్యాచ్‌లో బుమ్రా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ఆరో ఓవర్‌లో బంతిని అందుకున్న జస్‌ప్రీత్ బుమ్రా లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసి ఒక్క పరుగు ఇవ్వకుండా మెయిడి చేశాడు. టీ20ల్లో జస్‌ప్రీత్ బుమ్రాకు ఇది 11వ మెయిడిన్ ఓవర్. ఈ క్రమంలో భువనేశ్వర్ కుమార్ రికార్డును బుమ్రా అధిగమించాడు. బుమ్రా 63 మ్యాచ్‌ల్లో 11 ఓవర్లు మెయిడిన్ చేయగా.. భువనేశ్వర్ కుమార్ 87 మ్యాచ్‌ల్లో 10 మెయిడిన్ ఓవర్లు వేసాడు. ఈ జాబితాలో పసికూన టీమ్స్ ఉగాండ, కెన్యా బౌలర్లు అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఉగాండా బౌలర్ ఎఫ్ నుసుబుగా 15 మెయిడిన్ ఓవర్లతో టాప్‌లో ఉండగా.. కెన్యా బౌలర్ సోంగోచ్ 12 మెయిడిన్ ఓవర్లతో బుమ్రా కన్నా ముందున్నారు. ఐసీసీ టాప్ 8 ర్యాంక్స్‌లో జట్లలో అత్యధిక ఓవర్లు మెయిడిన్ చేసిన బౌలర్‌గా మాత్రం జస్‌ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

### పిచ్ అస్సలు అర్థం కావడం లేదు

పిచ్ అస్సలు అర్థం కావడం లేదని చెప్పాడు. ఎలా ఆడాలో.. ఏం అంచనా వేయాలో కూడా తెలియడం లేదన్నాడు. పూర్తిగా బౌలర్లకు అనుకూలంగా ఉందని చెప్పిన రోహిత్ శర్మ.. పిచ్ పరిస్థితులు ఇలాగే ఉంటాయన్నట్లుగా పాకిస్థాన్‌తో హైఓల్టేజ్ మ్యాచ్‌కు సిద్ధమవుతామని తెలిపాడు. తన మోచేతి గాయం నొప్పి అలానే ఉందని చెప్పాడు. 'నా మోచేతి గాయం నొప్పి అలానే ఉంది. టాస్ సందర్భంగా చెప్పినట్లే పిచ్ అంచనా వేయలేని స్థితిలో ఉంది. అసలు ఈ వికెట్ నుంచి ఏం ఆశించాలో కూడా అర్థం కావడం లేదు. ఐదు నెలల వయసున్న ఈ పిచ్‌పై ఎలా ఆడాలో కూడా తెలియడం లేదు. సెకండ్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కూడా పిచ్ ఏ మాత్రం సెటిల్ కాలేదు. ఇది బౌలర్లకు సరిపోయే వికెట్. బౌలర్లు సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో నిలకడగా బంతులు వేస్తే సరిపోతుంది. మా జట్టులోని బౌలర్లంతా చాలా టెస్ట్ క్రికెట్ ఆడారు. ఒక్క అర్ష్‌దీప్ సింగ్‌కు మాత్రమే టెస్ట్ క్రికెట్ అనుభవం లేదు. అయినా ఆరంభంలోనే రెండు వికెట్లు తీసి మాకు శుభారంభాన్ని అందించాడు. ఈ వికెట్‌పై మేం నలుగురు స్పిన్నర్లతో ఆడాలనుకోలేదు. మేం సమతూకంగా ఉండే తుది జట్టును ఎంపిక చేశాం. పిచ్ పేస్‌కు అనుకూలంగా ఉంటే పేసర్లతో.. స్పిన్ అనుకూలంగా ఉంటే స్పిన్నర్లతో బరిలోకి దిగుతాం. ఈ రోజు ఇది నలుగురు పేసర్ల పిచ్. అయినా మేం ముందు జాగ్రత్తగా ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లను తీసుకున్నాం. నిజాయితీగా చెప్పాలంటే ఈ పిచ్‌పై ఏం ఆశించాలో కూడా అర్థం కావడం లేదు. పరిస్థితులు ఇలాగే ఉంటాయన్నట్లుగా పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు సిద్ధమవుతాం. సమష్టిగా రాణిస్తే దక్కే విజయంలో ఇదొక్కటి. వికెట్ బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉండటంతో మిడిల్ ఓవర్లలో కాస్త ఓపికగా బ్యాటింగ్ చేశాను. దాంతో ఏ షాట్స్ ఆడాలనే విషయం అర్థమైంది.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

## నేపాల్‌పై నెదర్లాండ్ విజయం

**న్యూయార్క్:** టీ 20 వరల్డ్ కప్‌లో భాగంగా డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో నేపాల్‌పై నెదర్లాండ్ టీం బోణీ కొట్టింది. ఈజీగా గెలవాల్సిన మ్యాచ్‌లో కాస్త చెమటోడ్చాలి వచ్చింది. నెదర్లాండ్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా.. నేపాల్ ఓపెనర్లు ఇద్దరు తక్కువ స్కోరుకే పెవిలియన్ బాట పట్టారు. వన్ డౌన్‌లో వచ్చిన అనిల్ సాహు, కెప్టెన్ రోహిత్ పౌడేల్ ఇద్దరు మంచి పార్ట్ నర్ షిప్ కు ట్రై చేస్తుండగా, అనిల్ సాహు అవుటయ్యాడు. రోహిత్ పౌడేల్ 35 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. నెదర్లాండ్ బౌలర్లలో టిమ్ ప్రింగిల్, వాన్ బీక్ చెరో మూడు వికెట్లు, వాన్ మీకరన్, బాస్ డీ లీడ్ చెరో రెండు వికెట్లు తీశారు. దీంతో నేపాల్ 20 ఓవర్లు ఆడకుండానే 106 పరుగులకే ఆలౌట్ అయింది. సెకండ్ ఇన్సింగ్స్‌లో 107 పరుగుల ఛేజింగ్‌తో బరిలోకి దిగి 15 ఓవర్లలోనే ఛేజ్ చేసేసింది. నెట్ రన్‌రేట్ కూడా మెరుగుపర్చుకుంది. ఓపెనర్ మ్యాక్సీ డీఔట్ 54 పరుగులు చేసి చివరి వరకు క్రీజులో ఉండి మ్యాచ్ గెలిపించాడు. విక్రమ్ జిత్ సింగ్ 22 పరుగులు, ఇంగిల్ బ్రీత్ 14, బాస్ డీ లీడ్ 11 పరుగులతో రాణించారు. దీంతో మరో ఐదు ఓవర్లు మిగిలి ఉండగానే నెదర్లాండ్ టార్గెట్‌ను చేజ్ చేసింది. నేపాల్‌కు అనుభవలేమి కనిపించింది. కీలక సమయాల్లో వికెట్లు చేజార్చుకుని తక్కువ స్కోరుకే పరిమితమైంది. నలుగురు మినహా ఎవరూ డబుల్ డిజిట్ స్కోరు చేయకపోవడంతో 106 పరుగుల స్వల్ప స్కోరు మాత్రమే చేసింది. ఈ పిచ్‌పై 160 పరుగులు చేస్తే మ్యాచ్ గెలిచే అవకాశాలు ఉంటాయి. రాబోయే మ్యాచుల్లో టాప్ టీంలతో ఆడాల్సిన నేపాల్ ఏ మేరకు రాణిస్తుందో చూడాలి.




Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116